
JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

ఆగస్టు



ఎక్కువగా ప్రేమించే స్నేహితులే,
కొన్ని సందర్భాలలో శత్రువులుగా మారెదరు.
కాని, తన ప్రాణాన్నే ఇచ్చిన **యేసయ్యే** మనకు

# మంచి స్నేహితుడు

# ప్రధానద్వారము



నాకు ప్రియమైన యవ్వనస్థుల్లారా!

యేసు క్రీస్తు నామములో నా యొక్క ప్రియమైన శుభములు!

యవ్వనస్థులైన మీరు శక్తివంతులు అనేదానిని మరువకూడదు. లేఖనములో గల ప్రతియొక్క యవ్వనస్థులను దేవుడు బలపరచి శక్తివంతులుగా ఉపయోగించారు. ఆ విధంగా దేవుడు ఇద్దరు శక్తివంతులలో ఒకరు దావీదు మరియు ఆయన స్నేహితుడైన యోనతాను. ఇద్దరు మిక్కిలి దగ్గరి స్నేహితులుగా ఉన్నారు. వీరి యొక్క స్నేహం ఒక మాదిరిగా ఉన్నది. యోనతాను తాను తరువాతి రాజు అయినను దావీదును ఎక్కువగా ప్రేమించినందువలన, నిస్వార్థంగా దేవుని చిత్తమునకు తనను ఉపేక్షించుకొని అప్పగించుకొనెను. దావీదును ఎక్కువగా ప్రేమించినందువలన రాజకుమారుడైన యోనతాను, తన యొక్క రాజవస్త్రమును, ఖడ్గమును, దుప్పటిను, ధనస్సును, నడికట్టును కూడా దావీదుకు ప్రేమతో ఇచ్చాడు. ఇవి దేనిని చూపించుచున్నవనగా,

ఒక రాజుకి అవసరమైనవన్ని దావీదుకి ధరింపజేసి, అతనిని రాజుని చేసి చూసాడు యోనతాను. దావీదును కాపాడుటకొరకు తన తండ్రిగారి యొక్క కోపమును, ద్వేషమును శాంతింపజేశాడు. దావీదుకు పూర్తి భద్రతగా ఉన్నాడు. సౌలు దావీదును చంపుటనే తన శ్వాసగా భావించినప్పుడు యోనతాను అడ్డుపడి ప్రతిసారి వాదించి, "దావీదు మంచివాడు, ఉత్తముడు" అని చెప్తూనే ఉన్నాడు. స్నేహాన్నికి చాలా చక్కని ఉదాహరణ యోనతాను అంటే ఎక్కువేమికాదు. తన ఇష్టమును, తన కోరికను, తనకు రావలసిన సమస్త కీర్తిని పక్కనబెట్టి, ఒక మంచి స్నేహితునిగా దావిదుకు ఉండెను. ఇలాంటి స్నేహం కూడ ఉంది.

కాని నేటి పరిస్థితులలో స్నేహం కొరకు వివాదములు, స్నేహం కొరకు హత్యాప్రయత్నాల మీద కూర్చొనటాన్ని వార్తాపత్రికలలో చూచుచున్నాము. ప్రపంచములో చూపించే స్నేహాలలో స్వార్థం, వంచన, కుట్రపూరితమే ఉన్నది.

యేసు లేకుండ ఎటువంటి సంబంధమైన సమస్యలోను, ఓటమిలోను, వేదనలోను మాత్రమే ముగియును. యేసు నీ స్నేహితునిగా ఉన్నప్పుడు, యోనతాను దావీదుకు స్నేహితునిగా ఉన్నదానివలె, యేసు నీకు ఒక చక్కని స్నేహితునిగా ఉండుటకు సాధ్యపడుతుంది, నీ స్నేహములో స్వార్థం ఉండదు. దేవుని చిత్తము చెయ్యవలెను అనే తలంపు ఉండును, దేవునికి ఇష్టముగా నడవవలెను అనే దేవుని భయం ఉండును.



కాబట్టి, మంచి స్నేహితుడు యేసయ్యవలె నీవు పలువురు లేచుటకు ఒక ఊతకర్రగా ఉండు!

పలువురు ఎత్తుకి ఎక్కి వెళ్ళుటకు మంచి నిచ్చెనగా ఉండు!

అనేకులు మంచిమార్గములో నడుచుటకు నీవు ఒక వంతెనగా ఉండు!

నీ యొక్క స్నేహము నిమిత్తము పలువురు లబ్ధిపొందవలెను, బదులుగా ప్రభావితమవ్వ కూడదు. ఇతరుల ఎదుగుదలకు గర్వాన్నికి నీవు కారణముగా ఉండవలెను.

నీవు లేచినట్లయితే పలువురు లేచెదరు. యవ్వన సమాజాన్నికి ఒక సవాళు విసిరే నీవంటి యవ్వనస్థులు అవసరము.

**యేసు క్రీస్తునందు** బలపడు! బయలుదేరు! జయము పొందుకొను!!

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్




# ప్రారంభము చిన్నది... విజయము గొప్పది!!



**ప్రియమైన యవ్వనసాధకులకు, నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు!**
**మనలో అనేకులకు సులభంగా ఎలా విజయమును పొందుకొనవచ్చును, అతిత్వరలో ఎలా సాధకులుగా మారుదాం అనే తలంపు కలదు. కాని విజయమునకు సమీపముగా వెళ్ళుటకు కొన్ని విధివిధానాలను శ్రద్ధగా నిర్వర్తించవలెను. అతి నిర్దిష్టమైన కల, పట్టువదలని శ్రమ, తెగింపుతో కూడిన నిర్ణయాలు మరియు నిజాయితీ అనే నాలుగు స్వభావములను జీవితములో ఆచరించినట్లయితే, మనమందరము విజయాన్నికి ఆటంకము లేనివారే. ఈ నాలుగు స్వభావాలతో విజయమును పొందుకొనిన సాధకుని యొక్క జీవిత ప్రయాణము మీ ముందుకు...**

మైకెల్ డెల్ (Michael Dell) 1965వ సంవత్సరం అమెరికాలో జన్మించారు. బాల్యమునుంచే, గణనయంత్రముమీద ఉండిన ఎక్కువ శ్రద్ధ ఈయనను ఇతనిని ప్రత్యేకము చూపించింది. తన యొక్క 15వ వయస్సులో, తాను కొన్నటువంటి గణనయంత్రమును తెరచి దాని లోపలి భాగాలను విప్పి దానిని భాగములను పరిశీలించి చూశారు. దీని ఫలితముగా గణనయంత్రము మీద ఎక్కువ శ్రద్ధ ఎక్కువయ్యింది. తన యొక్క 15వ వయస్సులో కేవలం 1000 డాలర్ పెట్టుబడితో తన యొక్క ఇంట్లో చిన్న గదిలో PC's Limited అనే సంస్థను ప్రారంభించారు. అతని చుట్టు ఉన్నవారు నీవు వైద్యుడివి కావచ్చును అని ప్రోత్సహించినప్పటికి, ఇతని యొక్క ఉద్దేశమంతా ఇతని కలను నెరవేర్చుటలో మాత్రమే ఉండినది. ఇతను రూపొందించిన వ్యాపార విధానములో పద్ధతి, వినియోగదారులకు నేరుగా గణనయంత్రములను అందించుట. ఈ Dell సంస్థకు గల స్థాయిలో పేరు విజయమును అందించింది. అంతేగాక వినియోగదారుల యొక్క కోరిక చొప్పున రూపొందించబడిన గణనయంత్రములు తక్కువ ధరలకే, నాణ్యతగల సేవలను అందించింది. ఇంకా కొంచెంకొంచెంగా ఎదిగి, 1992వ సంవత్సరం మైకెల్ డెల్ ప్రపంచములో అతి యవ్వన CEOగా ప్రసిద్ధిగాంచారు. ఇతను పారిశ్రామికవేత్త మాత్రమే కాకుండా ప్రజల యొక్క సామాజిక సంక్షేమంలో ఎక్కువ బాధ్యత కలిగినవారిగా Michael and Susal Dell Foundation అనే నిస్వార్థమైన సంస్థను రూపొందించి విద్య మరియు పిల్లలయొక్క సంక్షేమంకొరకు పలురకలైన ప్రణాళికలను అమలుచేయుచున్నారు. మైకెల్ డెల్ పలు సంవత్సరములుగా Forbes ప్రపంచ ధనవంతుల పట్టికలో స్థానము పొందుకొనుచున్నారు.



**దీనిని చదివే స్నేహితుల్లారా! తన యొక్క ప్రయత్నము, ఆసక్తితో ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థను స్థాపించిన వారు మైకెల్ డెల్. ఇతను చూపించిన మార్గము, నేడు మనకు పెద్ద ప్రేరేపణగా ఉన్నది. కలను అనుకున్నట్లుగా కాదు, శ్రమించినట్లుగా జీవించవలెను అనేదనిని ఆయనయొక్క జీవితము మనకు నేర్పించుచున్నది.**

# 97 రోజులు వేచియున్న యవ్వనస్థుడు




**వేకువజామున సమయములో హోసూరులో సహోదరుడు జోడా బెన్నిహిన్ వారి వద్ద చేరాము. ఆయన ఒక కోటిమంది ప్రజల కొరకు ప్రార్థించుటకు సిద్ధపడుచుండెను. మమ్మల్ని ఎవరు అని తెలియకుండా మిక్కిలి ప్రేమతో ఆహ్వానించారు. మమ్మల్ని పరిచయం చేసుకొన్నాము. Coffee త్రాగుతూనే మాట్లాడుటకు ప్రారంభించాము. ఏమి ఒకా suspenseగా ఉన్నదా? మేము ఆయనతో మాట్లాడిన సంభాషణను ఇదిగో మీకు ముందుంచుతున్నాం.**

## హలో అన్న ! మీ యొక్క కుటుంబమును గురించి కొంచెం చెప్పండి?

నేను యేసయ్యను ఎరుగని కుటుంబములో జన్మించాను. నా యొక్క తండ్రిగారు నా యొక్క అవ్వగారి కడుపులో గర్భములో ఉన్నప్పుడు ఆయన యొక్క ఇల్లు మొద్దం పాములు మరియు పాము పుట్టలు ఉండేవట. ఆయన జన్మించిన తరువాత నా తండ్రిగారిని పండబెట్టుకొనియున్న ఉయ్యాల చుట్టు పాములు పండుకొనియుండేవట. అందువలన నా తండ్రిగారికి నాగరాజు అని పేరు పెట్టారు. నా తల్లిగారు ఆంజమ్మా, గారు



ఆంజనేయుని భక్తురాలు, నా యొక్క పెద్ద సోదరి లక్ష్మి, చిన్న సహోదరి సరస్వతి, నా యొక్క అన్నగారు అయ్యప్పన్, నా పేరు మురుగన్. ఇదే నా యొక్క కుటుంబము. ప్రతిసంవత్సరము నిప్పుల మీద నడుచుట, లేదా పొడుచుకొనుట, చెప్పులు లేకుండా కొండలకు ఎక్కుట, హోసూరునుంచి పయనికి కావడి తీసుకొని వెళ్ళుట అని మా యొక్క కన్నవారు మమ్మల్ని మిక్కిలి భక్తితో పెంచారు.

## మీ యొక్క చదువు మరియు యవ్వనమును గురించి చెప్పండి?

నేను చిన్నవయస్సునుంచే ఒక క్రైస్తవ పాఠశాలలోనే చదివాను. 6వ తరగతి చదివేటప్పుడే, తప్పుడైన స్నేహితులతో పరిచయం ఏర్పడి, కొంచెం కొంచెముగా సిగరెట్టు త్రాగుట, మధ్యపానం సేవించుట ప్రారంభించాను. ఒక రోజు సుడికోటులో కూర్చొని మద్యము సేవించుచున్నప్పుడు. నేను ఒక సాతాను ద్వారా ముట్టబడ్డాను. ఆ నాటి నుంచి, అహర్నిశలు అది నాతో మాట్లాడుటకు ప్రారంభించినది. నా పడుక గదిలో ఒక పాము నన్ను చుట్టుకొని పండుకొనియుండు. అకస్మాత్తుగా పడగ విప్పి, నాతో మాట్లాడును. తనను పురివిప్పిన






రూపముగా ఆ సర్పమును చూచేవాడిని. దాని శబ్దము నా చెవిలో వినిపించేది. అందువలన School first తీసుకొనిన నేను చక్కగా చదవలేకుండ చాలా తక్కువమార్కులను సాధించాను. "నేను నిన్ను పిచ్చివాడిని చేస్తాను" అని నాతో మాట్లాడేది. పాఠశాలకు నడుచుకొని వెళ్ళేటప్పుడే. అకస్మాత్తుగా, సూర్యునివద్ద, మ్రానులవద్ద, చెట్లవద్ద మాట్లాడేవాడిని. పాఠశాలకు వెళ్ళినట్లయితే అకస్మాత్తుగా పెరుగెత్తేవాడిని. ఎవరినైన తాకిడిచేసేవాడిని, ఉపాధ్యాయుని కొట్టేవాడిని, పెద్ద పెద్ద మాటలను మాట్లాడతాను అనేదానివల్ల, ఉపాధ్యాయుడు నా యొక్క చేతిని కిటికీలో కట్టియుంచేవారు. ఇక కొంచెం కాలమే నేను ప్రాణాలతో ఉంటాను, కాబట్టి ప్రాణాలతో ఉండేంతవరకు సంతోషంగా ఉందాం అని తలంచి, నా యొక్క శరీరము మొత్తం పచ్చబొట్లు పొడిపించుకొని పాపకరమైన జీవితమును జీవించుటకు ప్రారంభించాను. రాత్రి సమయములలో వీదులవెంబడి నడిచేవాడిని. గంజా సేవించేదానికి డబ్బులు లేకుండా, వాహనములను దొంగలించి అమ్మేవాడిని. ఇందువలన నేను నా ఇంట్లో ఉండినదానికన్నా పోలీస్ స్టేషనులో ఉండినదే ఎక్కువ రోజులుగా ఉండినది. ఇలా, ఒక సంవత్సరం నా ఇంటికి కూడ వెళ్ళకుండా పిచ్చివానివలె తిరిగాను.

## మీ పాఠశాల ప్రాయం చాలా భయంకరంగా ఉన్నదే! మీ యొక్క యవ్వన ప్రాయములో ఏమి జరిగినది? పాప జీవితమును వదిలివేశారా?

10వ తరగతి చదివేటప్పుడు, ప్రతిరోజు ఉదయమున వాలీబాల్ (volleyball) ఆడుటకు పాఠశాలకు వెళ్ళేవాడిని. మా పాఠశాలలో సంఘ ఆరాధన జరుగును. ఒక అన్నగారు ప్రతిరోజు వచ్చి యేసు మంచివారు, యేసయ్యను అంగీకరించండి అని చెప్పేవాడు. ఆ అన్నగారివద్ద, "యేసయ్యను గురించి మాత్రం చెప్పకండి" అని చెప్పేవాడిని. దాని తరువాత, ప్రతిరోజు ఒక Puffs, జూస్ కొని ఇచ్చేవాడు. యేసయ్యను గురించి చెప్పనే చెప్పడు. దాదాపుగా 3, 4 నెలలు puffs, juice మాత్రమే నాకు సువార్త. చివరిగా ఒకరోజు, ఒక కూడిక ఉన్నది వెళ్దాం అని ఆహ్వానించారు. ఎక్కడికైనా వస్తాను, క్రైస్తవ ఆరాధనకు మాత్రము పిలవకండి అని చెప్పాను. చివరిగా 2012వ సంవత్సరం మే నెల 26వ తేదీ (నాకు 16 ససంవత్సరములు) 3 రోజుల శిబిరము ఒకదానికి నన్ను తీసుకొనివెళ్ళారు. అక్కడ రాత్రి జరిగిన కూడికలో బోధకుడు "యేసయ్యను నేను ముఖాముఖిగా చూచుచున్నాను, ఖడ్గమును ధరించుకొనండి" అని చెప్పారు. ఇది నాకు క్రొత్తగా ఉండినది. నేను ఎన్నో మాలను వేసియున్నాను, నిప్పులో నడిచియున్నాను ఒక దేవుడు కూడ నాతో మాట్లాడలేదు! ఇతను ఎవరు? ఎల్లప్పుడూ మాట్లాడుతూనే ఉన్నారు అని నాలో చెప్పుకొని ఒక పెద్ద ప్రశ్న. నిజముగా యేసు మాట్లాడతారా? అని అక్కడున్నవారివద్ద అడిగినప్పుడు, వారంతా అతనే రక్షకుడు, అతనే కాపరి, అతనే మనకొరకు ప్రాణాన్ని త్యాగం చేసినవారు అని సాక్ష్యమిచ్చారు.



## మీలో వచ్చిన ఆ ప్రశ్న నిరంతరంగా ఉండినదా? మీరు యేసయ్యను అంగీకరించారా?

ఆ సాక్ష్యములను అడిగినవెంటనే నాతో నా యొక్క దేవుడు కూడ మాట్లాడవలెనని అనే కోరికతో ఆ camp

నిర్వహించిన schoolయొక్క 5వ అంతస్థులో దేవుడిని పిలుచుటకు ప్రారంభించాను. ఆ సమయములో మా దేవుడు రాలేదు, బదులుగ ప్రతిరోజు నన్ను భయపెట్టిన ఆ సాతాను, ఘటసర్పమే వచ్చి నిలబడినది. నాకు చాలా భయమేసింది. నీ ప్రాణము తీసే రోజు వచ్చేసింది అని చెప్పినవెంటనే నేను హృదయమును ఎవరో పైకి లేపుతున్నట్లు నొప్పి, హృదయమును బలంగా పిండుతున్నట్లుగా వేదనకరముగా ఉండినది. ఇంకా 2 నిమిషములలో చావ బోవుచున్నాను అని నాకు తెలిసిపోయింది. నేను మ్రొక్కిన దేవుళ్ళనంతా పిలిచాను ఏ దేవుడు జవాబివ్వలేదు. నొప్పి తట్టుకోలేక, ఆత్మ హత్య చేసుకుందాం అని 5వ అంతస్థునుంచి దూకుటకు వెళ్ళిన సమయములో, నా కన్నుళకు ముందుగా ఆకాశము రెండుగా చీలి, ఒక పెద్ద వెలుగు కలిగినది. ఆ వెలుగునుంచి "నేనే నిజమైన దేవుడిని, నీ కొరకు సిలువలో మరణించి నిన్ను రక్షించిన రక్షకుడు నేనే" అనబడే ఒక భయంకరమైన శబ్దం నాకు వినిపించింది. ఆ శబ్దమును విని అలాగే వెనకాల వెళ్ళిపడ్డాను. దాదాపుగా 3 గంటల సేపు నేను లేచుటకు సాధ్యపడలేదు. 3 గంటల సేపటికి తరువాత మరలా, "నీ కొరకు సిలువను మోసి నా ప్రాణమును ఇచ్చి నిన్ను కాపాడాను, నా పరిచర్య చేయుటకు నీవు నాకు కావాలి" అని ఆ శబ్దం అడిగినది. నేను ప్రభువుని చూసి "మీరు నా కొరకు ప్రాణాన్నిచ్చింది నిజమైతే, నా ప్రాణమున్నంత వరకు మీ కొరకే నేను జీవిస్తాను" అని దేవుని వద్ద నన్ను ఆ రోజు అప్పగించుకున్నాను.

## సూపర్... మురుగన్‌గా ఉండిన మీ వద్ద దేవుడు వచ్చి మాట్లాడారా... మీ కుటుంబం మిమ్మల్ని అంగీకరించిందా?

2012వ సంవత్సరం మే 27వ తేది యేసు నన్ను వెదకి వచ్చి, నన్ను నూతన సృష్టిగా మార్చారు. మా అమ్మగారి వద్ద, "యేసు నాతో మాట్లాడారు" అని చెప్పినవెంటనే నన్ను కొట్టి, హేళనగా మాట్లాడారు, ఎవరో నన్ను మతం మార్చివేశారు, ఆ దేవుడిని మరచిపోయి, మన దేవుడిని ఆరాదించు అని చెప్పి కొట్టారు. నేను దెబ్బలు తినని స్థలమే లేదు. నాకు సంఘమునకు వెళ్ళవలెనన్న కోరిక, కాని సంఘమునకు వెళ్ళుటకు సాధ్యపడదు. స్నానం చేయుటకు వెళ్ళినట్లయితే బాత్‌రూమ్ తలుపు మూసి వేసేవారు. కాని నేను తలుపును విరిచి వేసి ఆరాధనకు వెళ్ళేవాడిని. ఆరాధనను ముగించుకొని బయటికి వచ్చేటప్పుడు, నా తల్లిదండ్రులు చేతిలో కర్రతో నిలబడేవారు. వీదుల కొట్టుకుంటూ తీసుకొని వెళ్ళేవారు. ఎన్ని అవమానములు, వ్యతిరేకతలు కలిగినను, జీవమునిచ్చిన దేవుని కొరకు ఎలాగైన జీవించవలెను అని 16 ఏండ్ల యవ్వనస్థునిగా నాకు ఒక సంకల్పం కలిగినది. ఆదివారం నాకు ఆహారం లభించదు. రాత్రి 12 గంటలు అయినను నేను బయటే నిలబడవలెను. దానికి తరువాత నన్ను ఇంట్లోకి చేర్చుకునేవారు.

నాకు బైబిల్ చదవవలెను అని మిక్కిలి కోరిక, కాని ఇంట్లో బైబిల్ తెరచినట్లయితే నా తల్లిగారు బైబిల్ తీసుకొని నిప్పులో వేసేవారు. నా కంటి ముందరే బైబిలును చింపివేసేవారు. నేను అందరు నిద్రించిన తరువాత రాత్రి



12 గంటలకు తరువాత దుప్పటను కప్పుకొని బైబిలును తెరచి torch light ద్వారా చదివేవాడిని. బైబిలును చదవవలెను అనే కోరికతో 3 రోజులలో పూర్తి లేఖనమును చదివి ముగించాను. నాకు ప్రార్థించుటకు తెలియదు. ఎలా బైబిల్ చదవవలెను అని తెలియదు. ఆలయములో అందరు కానుకను వేసేటప్పుడు నాకు డబ్బులు ఉండేవి కాదు. కాని నేను చేతులను కానుక పెట్టెలో వేసి, నన్నే అప్పగిస్తున్నాను అని చెప్పి నన్ను అప్పగించుకునేవాడిని.

## వినేదానికి భయంకరంగా ఉంది... 16 ఏండ్ల వయస్సులో ఇన్ని సమస్యల్ని అనుభవించారే... మీ కష్టములు ముగిసినదా? లేదా కొనసాగినదా?

ముగియలేదు... 17 ఏండ్ల యవ్వనస్థుడైన నా వద్ద "ఈ సంవత్సరం నీవు మాల వేసుకొనవలెను" అని చెప్పారు. యేసు క్రీస్తుని దేవునిగా అంగీకరించిన నేను చెయ్యను అని అమ్మగారిని ఎదిరించి నిలబడుటకు ప్రారంభించాను.

నా మామగారి కుటుంబము. నా కుటుంబము కలిసి 17 ఏండ్ల యవ్వనస్థుడు అని చూడకుండా, నన్ను కొట్టి, “నీవు మాల వేసినట్లయితే ఈ ఇంట్లో ఉండు, లేదంటే ఇప్పుడే ఇంటిని వదిలి వెళ్ళిపో” అని పంపివేశారు. 17 ఏండ్ల యవ్వనస్థునిగా, వస్త్రములు చించబడిన స్థితిలో ఇంటినుంచి గెంటివేయబడి, పడుకొనుటకు స్థలము లేకుండా బస్సు స్టాండు, రైల్వే స్టేషన్, platformలలో పడుకొని నిద్రించాను. ప్రతిరోజు ఉదయం హోసురులో ఉండే Public Toilet శుభ్రపరచినట్లయితే 100 రూపాయలు దొరుకుతుంది. సెప్టిక్ Tank శుభ్రపరచినట్లయితే 100 రూపాయలు లభించును. ఇంటికి బయట ఉండే గడ్డిని త్రవ్వినట్లయితే 50, 20 రూపాయలు అని ఇచ్చేవారు. దానితోనే నేను చదివాను. ఒక రోజు 2 రోజులు కాదు 6 సంవత్సరములు ఇదే నా జీవితముగా ఉండినది. ఇలాగే నా యొక్క పాఠశాల చదువు మరియు కళాశాల చదువును చదివాను. తలవాల్చేదానికి స్థలం లేదంటే అన్నం కూడా లేదు. బిక్షగాళ్ళు నా పరిస్థితిని చూసి వారికి ఇచ్చే ఆహార ప్యాకెట్టును నాకు ఇచ్చేవారు. ఒక ప్యాకెట్ మిచ్చర్ మాత్రమే నాకు దొరికినది. అదే నాకు 28 రోజులుగా ఆహారముగా ఉండినది. ఎక్కువగా తింటే తొందరగ ఖాళీ అయిపోతుంది అని కొంచెం కొంచెంగా తిని మంచి నీరు త్రాగేవాడిని. పాఠశాల, కళాశాల ముగిసినవెంటనే నిర్మానుష్యమైన ప్రాంతాన్నికి వెళ్ళి మోకరిల్లి, ప్రభువా నేడు ఈ ప్రపంచం నన్ను బిక్షగాడు అని చెప్పవచ్చును, Public toilet కడిగేవాడు అని చెప్పవచ్చును, అనాథ అని చెప్పవచ్చును, కాని, ఒక రోజు ఈ లేఖనమును నేను చేతిలో తీసుకొని సమస్త దిక్కులోను ‘యేసు దేవుడు’ అని నిరూపించే దేవుని సేవకునిగా మారవలెను అని 6 సంవత్సరములు ప్రార్థించాను. ఆ సమయములో “మీ కొరకే నేను జీవిస్తున్నాను, మిమ్మల్నే నేను ప్రేమించుచున్నాను” అనే పాటను నేను హృదయముయొక్క లోతునుంచి పాడి పాడి ఆరాధించేవాడిని.


పడుకొనుటకు స్థలము లేకుండా బస్సు స్టాండు, రైల్వేస్టేషను, platformలలో పడుకొని నిద్రించాను.

## క్రీస్తుకొరకు ఇంత శ్రమలను సహించి, Toilet కడిగి +2 మరియు కళాశాల చదువును ముగించిన మీరు ఉద్యోగం చేశారా?

దేవుని కృపచేత మెకానికల్ engineering చదివి ముగించాను. చేతినిండ జీతముతో మంచి కొలువు దొరికినది. నా కుటుంబస్తులు నన్ను అంగీకరించారు. నా జీతము నా కుటుంబము యొక్క స్థాయిని పెంచినది. ఆ సమయములో నా రక్షకుడు నన్ను వెదకి వచ్చి, నీ కుటుంబము కొరకు జీవించు, నిన్ను నేను ఎన్నుకొనలేదు; నీవు నా పరిచర్యను చెయ్యవలెనని నాతో చెప్పారు. ఉద్యోగమును వదిలివేసి, గదిలోనికి వెళ్ళి “ప్రభువా, నేను బైబిల్ కాలేజి చదవలేదు, నా కొరకు ప్రార్థించుట కొరకు ఒక్కరు కూడ లేరు, ఎలా సందేశమునివ్వాలి? ఎలా ఆరాధించాలి? ఎలా పరిచర్య చెయ్యాలి? అని నాకు ఏదీ కూడ తెలియదు. మీరే నన్ను ఎన్నుకొన్నారు, మీ కొరకు నేను ఏమి చెయ్యవలెను?” అని ఏడ్చాను.

## యేసు మీతో మాట్లాడిన తరువాత మీరు పరిచర్య చేయుటకు వచ్చారా? దాని తరువాత మీ యొక్క ఆత్మీయ జీవితము ఎలా ఉండినది?

దాని తరువాత ఒక నిర్ణయము తీసుకొని ప్రార్థించుటకు ప్రారంభించాను. నేను మిమ్మల్ని చూసేంతవరకు భోజనం చెయ్యను, మాట్లాడను. ఎవ్వరిని చూడను, చూస్తే మిమ్మల్నే చూడవలెను, వింటే మీ శబ్దమే నేను వినవలెను. అంతవరకు నేను వేచియుంటాను అని చెప్పి గదిలో ప్రార్థించుటకు ప్రారంభించాను. ఒక రోజు 2 రోజులు, 3 రోజులు, 5 రోజులు, 21 రోజులు, 40 రోజులు వేచియున్నాను యేసు రాలేదు. ఏ మనుష్యుని చూడకుండా భోజనం చెయ్యకుండా రాత్రి పగలు 97వ రోజు రాత్రి, తాళము వేయబడియున్న గదిలో శర్వశక్తిమంతుడు తిరుగుటకు ప్రారంభించారు. వెలుతురులోనుంచి “నీవు





ఇష్టమైనదానిని నా వద్ద అడుగు" అని ఒక శబ్దం వచ్చింది. నాకు శక్తి, వరములు కావలెను అని నేను అడిగే సమయాన్నికి, శక్తి వరములు అడగవద్దు, "ప్రజలను అడుగు" అని పరిశుద్ధాత్ముడు చెప్పారు. వెంటనే ప్రభువా నేను మరణించేదాన్నికి ముందు, ఒక కోటి మంది ప్రజలు నాకు కావాలి అని అడిగాను. 97వ రోజునుంచి రాత్రి పగలు 3 రోజులు ప్రభువు నాతో మాట్లాడారు. 2018 అక్టోబరు 21 వ తేదీన సంపూర్ణ సమయ పరిచర్యకొరకు దేవుడే నన్ను ప్రతిష్టచేశారు. నేటివరకు దేవుడు కృపతో నడిపించుచున్నారు.

**ఒక కోటి మంది ప్రజలు నాకు కావాలి**

## ఏమి అదృష్టం ప్రభువే ప్రతిష్ట చేసి పంపారు... ఇప్పుడు ఎటువంటి పరిచర్య చేయుచున్నారు?

ఏ సాతానుకైతే భయపడి ఆత్మహత్యవైపు బయలుదేరానో, ఆ సాతానుకు తరిమే అధికారమును అనుగ్రహించి దేశము మొత్తము వినియోగించుచున్నారు. సంఘములను దృఢపరచుటకును సజీవముకావించుటకును వినియోగించుచున్నారు. 2018 అక్టోబరు 21వ తేదీన దేవుడు నాతో మాట్లాడిన ముఖ్యాంశమేమనగా: (దిండుగల్ జిల్లాను నీకు ఇస్తాను, నీ వెలుగును వెదకి రాజులు వచ్చెదరు). ఇక్కడ పరిచర్య చెయ్యకుండునట్లు అనేకమైన శత్రువులు లేచి అనేక ఆటంకములను తీసుకొనివచ్చినను, ఒక సంఘమును నిర్మించుటకు అభివృద్ధి చేయుటకు దేవుడు సహకరించారు. ఇంకా అనేక సంఘములను నిర్మించి అభివృద్ధి చేయుటకు ప్రార్థించండి... దేవుని కొరకు ఏదైన సాధించవలెను అని సంకల్పం ప్రతిరోజు ఎక్కువగుచున్నది.



## నేటి యవ్వనస్థులకు ఏమి చెప్పదలచుకున్నారు?

యోహాను 9:1-3 వాక్యము ప్రకారము; ఆయన మార్గమున పోవుచుండగా పుట్టు గ్రడ్డివాడినొకడిని చూచెను. అప్పుడు ఆయన యొక్క శిష్యులు ఆయనను వెదకి: బోధకుడా ఇతడు గ్రడ్డివాడిగా పుట్టినందుకు ఎవరు చేసిన పాపం, ఇతడు చేసిన పాపమా, ఇతని తల్లిదండ్రులు చేసిన పాపమా అని అడిగారు, ఇతని తల్లిదండ్రులు చేసిన పాపము కాదు, దేవుని యొక్క క్రియలు ఇతని ద్వారా ప్రత్యక్షపరచబడుటకే ఇతను ఇలా పుట్టాడు. అలాగైతే, మీరు జన్మించింది దేవుని ప్రణాళికే! ఎస్తేరు ద్వారా ఒక వర్గాన్ని రక్షించుటకు నాడు రాణిగా చేశారే, ఆమె పేరు ప్రశంసలతో జీవించుటకు కాదు. అదే విధంగా యవ్వనస్థులైన మీరు ఉండే స్థలములో దేవుని కొరకు సాధ్యమైనంతవరకు ఏదైన చెయ్యండి. ఉపద్రవమును సహించి, లేఖనములో ప్రేమగాఉండి, ప్రార్థనలో ధృఢముగా ఉండండి. ఒకే ఒక్క జీవితము క్రీస్తు కొరకు జీవించి సాధించుదాం! దేశమును స్వతంత్రించుదాం!

ప్రియమైన యవ్వనస్థులారా! యేసయ్యను ఎరుగని మిక్కిలి భక్తి కలిగిన కుటుంబములో జన్మించిన మురుగన్‌ను యేసు వెదకి వెళ్ళి రక్షించి జూడా బెన్నిహిన్ గా మారి, నేడు హోసూర్ ప్రాంతములో "యేసయ్యే దేవుడు" అనే పరిచర్యను అనుగ్రహించి ఆయనకొరకు సాక్ష్యముగా ఉపయోగించుచున్నారు. ఎన్ని ప్రశంసలు, వేదనలు, గాయములు, తృణీకరణలు కలిగినను యేసయ్యను వదిలివెయ్యకుండా. యేసయ్యకొరకు ధృఢసంకల్పముతో ఉండినందువలన, 1 కోటిమంది ప్రజలు దర్శనమును అనుగ్రహించి, శక్తి, వరములను అనుగ్రహించి దేవుడు నడిపించుచున్నారు. ప్రభువు కొరకు ధృఢసంకల్పముతో ఉన్నప్పుడు ప్రభువు మీ కొరకు ధృఢముగా ఉండును.

## అగ్నిగుండములో దిగిన 3 స్నేహితులు!

బబులోను రాజైనటువంటి నెబుకద్నెజరు, ఒక పెద్ద విగ్రహమును నిలబెట్టి, దానికి సాగిలపడునట్లు ఆజ్ఞజారిచేశారు. షద్రకు, మేషాకు, అబేద్నెకో వంటివారు దేవుని మాత్రమే సాగిలపడెదరు కాబట్టి, వారు ఆ శిలను మ్రొక్కుటకు తిరస్కరించారు. ఇందువలన ఆగ్రహించిన రాజు అగ్నిగుండమును 7 రెట్లు వేడి చేసి 3 వ్యక్తులను బంధించి అందులో త్రోసివేసారు. వారిని అగ్ని గుండములో వేయుటకు వెళ్ళిన యుద్ధ వీరులు అగ్ని కాలి మరణించారు. కానీ షద్రకు, మేషాకు, అబేద్నెకో వంటి ముగ్గురు అగ్నిలో భద్రముగా ఉండుటను చూసిన రాజు ఆశ్చర్యపడెను. అగ్నిగుండములో నాలుగవ వ్యక్తిగా ఒకరు దేవుని దూత వలె ఉండినందువలన వారికి ఎటువంటి హాని కలుగలేదు అనే విషయాన్ని చూసిన రాజు షద్రకు, మేషాకు, అబేద్నెకో వంటివారిని అగ్ని గుండమునుంచి బయటికి రమ్మని ఆజ్ఞాపించారు. ఇంకా వారు దేవుని ప్రజలందరు మ్రొక్కునట్లు జేసెను. (దానియేలు 3వ అధ్యాయం).



**ప్రియమైన యవ్వనస్థులారా! స్నేహితులు ఏక మనస్సుతో ప్రభువునందు విశ్వాసముంచి రాజుకే భయపడకుండా ధృడముగా ఉండినందువలన వారు ప్రభువే దేవుడు అని రాజు కూడ ప్రభువుకు సాగిలపడెను.**




## సువార్తను ప్రకటించిన 4 స్నేహితులు!

సిరియా దేశము రాజు ఇశ్రాయేలు రాజుకు వ్యతిరేకముగా లేచి షొమ్రోను నగరమును ముట్టడివేసెను. అందువలన సమరయలో ఘోరమైన క్షామము కలిగెను. నలుగురు కుష్టరోగులు పట్టణమునకు బయట ఆహారము లభించకుండా కష్టపడుచున్నారు. ఇక్కడ ఆహారము లేకుండా మరణించుటకన్నా శత్రువుల యొక్క దండునకు వెళ్లెదము. వారు మనలను సజీవముగా వదిలినట్లయితే జీవిస్తాము, లేదంటే మరణించుదాం అని తెగించి దండునము ముందు భాగమునకు వచ్చినప్పుడు ఒక గుడారమునకు ప్రవేశించినప్పుడు తిని త్రాగి, అందులోనుంచి వెండి బంగారము వస్త్రములను తీసుకొని వెళ్ళి దాచియుంచి, తిరిగ వచ్చి, వేరొక గుడారమునకు ప్రవేశించి, అందులోనుంచి అలాగే తీసుకొని వెళ్ళి దాచియుంచి దాని తరువాతనే వారు చెయ్యవలసిన దానిని గురించి ఆలోచించుటకు ప్రారంభించారు. "పిమ్మట వారు ఒకరితోనొకరు; మనము చేయుచున్నది న్యాయము కాదు, నేడు సువార్తను ప్రకటించు రోజు; మనము మౌనముగా ఉండి, వేకువజామువరకు వేచియుండినట్లయితే నేరము మనమీద మోపబడును; ఇప్పుడు మనము వెళ్ళి రాజుయొక్క నగరునందు దీనిని ప్రకటించుదాం రండి అని చెప్పుకొని ఆ సువార్తను ప్రకటించుటకు రాజుతో ఆ రాత్రే వెళ్ళారు (2 రాజులు 7:1-15).




ప్రియమైన వారలారా! ఈ కుష్టరోగులవలె మనము ఇతరులకు మనవలన సాధ్యమైనంవతరకు సువార్తను ఏ విధంగానైన చెప్పుటకు ప్రయత్నించుదాం.



# ప్రభువు నీతో ఉన్నట్లయితే!


ఇశ్రాయేలీయులు మిద్యానీయులచేత ఎక్కువగా శ్రమలు పొందిన రోజుల్లో జీవించిన వ్యక్తే గిద్యోను. మిద్యానీయుల నిమిత్తము ఇశ్రాయేలీయులు ప్రభువు వైపు మొట్టపెట్టుకున్నారు. మిద్యానీయుల చేతిలో శ్రమపొందుచుండిన ఇశ్రాయేలీయులు ప్రజలను విడిపించుటకు దేవుడు గిద్యోనును ఎన్నుకొన్నారు. ప్రభువు తన యొక్క దూతను పంపి గిద్యోనువద్ద, "యెహోవాదూత అతనికి కనబడి–పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడై యున్నాడని... నీవు కలిగియున్న ఈ బలముతోనే వెళ్ళు" (న్యాయాధి. 6:12) అని చెప్పి పంపారు. ప్రభువు యొక్క దూత గిద్యోనువద్ద ఆయన తండ్రి ఉండే బయలు దేవత యొక్క పీఠమును పడగొట్టి, ప్రభువు కొరకు ఒక బలిపీఠమును నిర్మించి సర్వాంగ దహనబలి చెల్లించమన్నప్పుడు, గిద్యోను ప్రభువు తనకు చెప్పినట్లే చేసెను. కాని ఆయన తన తండ్రి కుటుంబికులకు ఆ ఊరి మనుష్యులకు భయపడినందువలన, దానిని పగటి పూట చెయ్యకుండా, రాత్రి చేసెను (న్యాయాధి. 6:26,27). తన తండ్రి యొక్క బలిపీఠమునే పగటిపూట పడగొట్టుటకు భయపడిన గిద్యోనును, మిడతలవలే వ్యాపించియున్న మిద్యానీయులను తరిమికొట్టమని ప్రభువు చెప్పుచున్నారు.

గిద్యోను పిరికి స్వభావము కలిగిన వ్యక్తి. ప్రభువు అతని యొక్క భయస్వభావమును బాగా ఎరిగినవానిగానే, అతనివద్ద నీవు వెళ్ళుటకు భయపడినట్లయితే, మొదటగా నీవు నీ పనివాడైన పూరాతో కూడ దండునకు వెళ్ళి, అక్కడ ఏమి మాట్లాడుచున్నారు అని విను: తరువాత దండునకు వెళ్ళుటకు, నీ చేతులు బలపరచబడును అనెను (న్యాయాధిపతులు. 7:9-15). పిరికితనమైన స్వభావం, బలహీనమైన విశ్వాసము కలిగియుండిన గిద్యోనును దేవుడు ఎన్నుకొని, అతనిని విశ్వాసములో బలపరచి పరాక్రమవంతునిగా మార్చారు. ఇందువలన మిడతలవలెనుండు తీరములోని ఇసుకరేణువులంత మనుష్యులవలెను విస్తరించియున్న మిద్యానీయులను, గిద్యోను దేవుని తోడుతో చలా సులభంగా తరిమికొట్టాడు. భయపడుచున్న గిద్యోను ద్వారా పెద్ద రక్షణను దేవుడు అనుగ్రహించారు. అమ్మోనీయులను, మిద్యానీయులను, అమలేకీయులును, గిర్గాషీయులను చెదరివేయబడి దేశమును కాపాడుకొన్నారు. మీ ద్వారా దేవ్వ చేయదలచినట్లయితే, మిమ్మల్ని అప్పగించుకొనునప్పుడు, దేవుడు మీ ద్వారా నెరవేర్చును.





# ప్రభువు మీతో ఉండును...



## విజయం కలుగును

**“యెహోవా యోసేపునకు తోడైయుండెను గనుక అతడు వర్ధిల్లుచు తన యజమానుడగు ఆ ఐగుప్తీయుని యింట నుండెను. యెహోవా అతనికి తోడై యుండెననియు, అతడు చేసినదంతయు అతనిచేతిలో యెహోవా సఫలము చేసెననియు అతని యజమానుడు చూచినప్పుడు...”** (ఆదికాండము 39:2,3). యోసేపు తనపనిలో, తన పరిశుద్ధతకు సవాళ్ళైన సమయములోను, సమస్త సమయములలోను ప్రభువు తొలగిపోకుండా తనతో ఉండుటను అతడు ఎరిగియుండెను. కాబట్టి ప్రభువును ధృఢముగా పట్టుకొన్నాడు. విజయవంతునిగా మారెను. మీ కుటుంబములో, వ్యాపారములో, చదువులో మీరు చేసే సమస్త విషయములో ప్రభువు సఫలము చెయ్యవలెనంటే. ప్రభువు మీతో ఉండవలెను. అప్పుడు వీటన్నిటిలోను విజయవంతునిగా మార్చబడెదరు.

## బుద్ధిమంతునిగా మారెదరు



మరియు దావీదు సమస్త విషయములలో సుబుద్ధిగలిగి ప్రవర్తింపగా యెహోవా అతనికి తోడుగా నుండెను. దావీదు మిగుల సుబుద్ధిగలవాడై ప్రవర్తించుట సౌలు చూచి మరి యధికముగా అతనికి భయపడెను. (1 సమూయేలు. 18:14,15). దావీదు గొల్యాతు అనే గొప్ప యుద్ధ వీరుని ఎదుర్కొనేటప్పుడు. అతడు వడిసెల మరియు రాళ్ళను మాత్రమే ఉపయోగించి, చాకచక్యంగా వినియోగించి విజయం సాధించాడు. సౌలు రాజుద్వారా దావీదుకు ఆపద కలిగినప్పుడు, దావీదు సుబుద్ధితో నడుచుకొని, తనను కాపాడుకొనెను. ఇశ్రాయేలు దేశమును పరిపాలించినప్పుడు, దావీదు సుబుద్ధితోను, జ్ఞానముతోను నడుచుకొని, దేశమును అభివృద్ధి దశకు తీసుకొని వచ్చాడు. మీరు చదువుచుండినట్లయితే అందుకు తగిన సుబుద్ధిని ఇచ్చును. మీరు బిజినెస్ చేయుచుండినట్లయితే బుద్ధిమంతునిగా నడుచుకొని పనిని చేయుటకు జ్ఞానమునను‌గ్రహించును. ఉద్యోగము చేయుచుండినట్లయితే పనిలో బుద్ధిమంతునిగా నడుచుకొని మీరు జయమును పొందుకొనుటకు సహాయము చేయును. యేసు మీతో ఉండినట్లయితే మీకు జ్ఞానము, తెలివి, బుద్ధి ఎక్కువగా ఉంటుంది. దేనిని చేసినను బుద్ధితో చేసినందువలన దావీదుకు జయం లభించింది.

## ఆధిక్యత కలుగును



అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను— నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుందునని ఇశ్రాయేలీయులందరు ఎరుగునట్లు నేడు వారి కన్నులయెదుట నిన్ను గొప్పచేయ మొదలు పెట్టెదను. (యెహోషువ 3:7). దేవుని ఆజ్ఞకు, వాక్యమునకు నిజముగా చెవియొగ్గి, దాని ప్రకారము చేయుటకు అప్పగించుకొని నడుచునప్పుడు దేవుడు తన యొక్క వాక్యము చొప్పునే గొప్పగా చేయును. గొప్పతనము అనునది దేవునికి భయపడి చేసే పనులకు లభించే అంగీకారం. యెహోషువ దేవునికి లోబడి దేవుని యొక్క వాక్యమునకు చెవియొగ్గి, నిజముగాను, నిజాయితీగాను చేసినప్పుడు, దేవుడు దానిని సమస్త ప్రజలకంతా ముందుగా అంగీకరించెను. ఇశ్రాయేలు ప్రజలకు ముందుగా గొప్పగా హెచ్చించెను. ప్రభువు మీతో కూడ ఉండినట్లయితే ఉన్నతముగా ఉంచును. మీ చదువులో ఉద్యోగములో, వ్యాపారములో మీరు ఏమి చేయుచున్నారో అందులో హెచ్చించబడవలెనంటే, ప్రభువు మీతో కూడ ఉండవలెను. ప్రభువు మీతో ఉండినట్లయితేనే మీకు గొప్పతనము కలుగును.

ప్రియమైన యవ్వనస్థులారా! భయపడే స్వభావము, విశ్వాసములో బలహీనముగా ఉండిన గిద్యోనుతో ప్రభువు ఉండినందువలన ఒక పెద్ద సైన్యమును జయించుటకు సాధ్యపడినది. నేడు దేవుడు మీతో ఉండినట్లయితే ఎంత పెద్ద గర్జించే సింహము వచ్చినను దానిని తరిమికొట్టుటకు దేవుని బలమునను‌గ్రహించును! అందుకు మిమ్మల్ని మీరు అప్పగించుకొనవలెను. ఎంత పెద్ద సమస్య కలిగినను ప్రభువును మాత్రం తొలగకండి. ప్రభువు మీతో ఉండినట్లయితే మాత్రమే విజయము కలుగును. బుద్ధిమంతునిగా నడుచుకొనుటకు సాధ్యపడుతుంది. యెహోషువవలె ఆధిక్యత సాధించుటకు సాధ్యమవుతుంది.

# స్నేహాన్నికి కలిగిన శోధన




అన్నా నాకు 28 సంవత్సరములు అవుచున్నది. నాకు 3 స్నేహితులు ఉన్నారు. మేము ఒకటిగానే పాఠశాల మరియు కళాశాలలో చదువును చదివాము. నా తల్లిదండ్రులు వారిని తమ స్వంత పిల్లలుగానే భావించారు. నాకు కాంచనా అనే చెల్లెలు ఉంది. ఆమె B.E final year చదువుచున్నది. Group – 2 Exam వ్రాసి ప్రభుత్వ ఉద్యోగములో చేరవలెను అనేదే ఆమె యొక్క Aim. నాకు సన్నిహిత స్నేహితుడు కార్తిక్ 2 సంవత్సరములుగా నా చెల్లెల్ని ప్రేమిస్తున్నట్లుగా చెప్పాడు. దీనిని విన్నవెంటనే నేను దిగ్భ్రాంతికి గురయ్యాను. ఈ విషయం నా తల్లిదండ్రులకు తెలిసినట్లయితే కుటుంబములో భూకంపనే కలుగును. వారు అంగీకరించనే అంగీకరించరు. ఇంకా మా స్నేహం విడిపోవుటకు అవకాశము కలదు. నాకు ఏమి చేసేది అని తెలియడంలేదు. కార్తిక తన యొక్క కుటుంబ కష్టము నిమిత్తం విదేశాలకు వెళ్ళి సంపాదించి తన కుటుంబ ఋణాన్ని తీర్చాల్సిన బాధ్యత కలదు. ప్రస్తుతం విదేశీ ఉద్యోగాన్ని కొరకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పుడు సమస్య తలెత్తితే అతని విదేశీ ఉద్యోగవకాశము ప్రభావితమవుతుందా?

నా చెల్లెలి final year exam వ్రాయుచున్నది. ఆమె చదువు ప్రభావితమవుతుందా? నా కన్నవారి పరిస్థితి? మా స్నేహమేమవుతుంది? వీటన్నిటిని ఎక్కువగా ఆలోచించి 3 నెలలుగా మానసిక ఒత్తిడిలో ఉన్నాను. నాకు ఏమి చేసేది అని తెలియడంలేదు – **మదన్, చెంగల్పట్టు.**

ప్రియమైన తమ్ముడు మదన్, మీ యొక్క అంతర్గత మనస్సు అర్థమవుచున్నది. ఒక వైపు చెల్లెలు యొక్క చదువు, జీవితము; మరో వైపు సన్నిహిత స్నేహితుని యొక్క ఉద్యోగవకాశము ప్రభావితమవునా అనే భయం. కన్నవారికి తెలిస్తే కలిగే వైపరీత్యము, చాలా సంవత్సరాలుగా మెలిగిన స్నేహం ఏమవుతుంది... ఇలా పలు మానసిక పోరాటములతో పలు నెలలుగా మీరు పోరాడుచుండుట బాగా అర్థమవుచున్నది.

మదన్, మొదటగా మీరు భయపడకుండా, బెణకకుండా ఈ సమస్యను ప్రశాంతంగా పరిష్కరించుటకు ప్రయత్నించండి. ముళ్ళులో పడిన చీరను పైకి ఎత్తవలెను. ముళ్ళు చేతులో గుచ్చుకొని ప్రభావితము కలిగించును. జాగ్రత్తగ ప్రయత్నిస్తే మనకు ప్రభావితము కలుగదు. చీర కూడ చినిగిపోదు.

మొదటగా కార్తిక్ యొక్క కల, బాధ్యత, ప్రస్తుతం ఉన్న బాధ్యత ఏమి, ప్రస్తుతం దేనివైపు పరుగెత్తుచున్నాడు అనేదానిని మీరు మాట్లాడి వివరించుటకు ప్రయత్నించండి. ఈ ప్రేమ కొనసాగించినట్లయితే ఏమేమి సమస్యలు, సవాళ్ళు కలుగును అనేదానిని అతనికి వివరించండి. పలువురికి ప్రేమ అనేది ఒకటి వచ్చినట్లయితే, వారి యొక్క ఉన్నత ఉద్దేశము అందమైన ఉద్దేశములు జీవితము యొక్క Ambition, Aim అన్ని మర్చిపోయి, ప్రేమ, ప్రేమించిన వ్యక్తి యొక్క మొహం మాత్రమే తెలియును. ఇంకే విషయము తెలియదు. కారణం "ప్రేమ కళ్ళు లేవు" అని చెప్తారు. అదే విషయమును మీరు చెల్లెలివద్ద తీసుకొని వెళ్ళుటకు ప్రయత్నించండి. ప్రస్తుతం మీ చెల్లెలివద్ద Aim & Ambition ఏమిటి అని తెలుసుకోండి. ఈ చదువుని ప్రేమని ఒకే సమయములో శ్రద్ధవహించి Group – 2 Exam వ్రాసి ప్రభుత్వ ఉద్యోగములో కూర్చోవాలి అనే ఉద్దేశము సాధ్యమా? దేనిని కొనసాగించితే శిఖరమును అధిరోహించగలను; దేనిని తప్పిస్తే హిమాలయములో కూర్చోగలము, అనేదానిని చెప్పండి.

## ఈ విపరీతమైన పరిస్థితి నుంచి మీ స్నేహితుడు చెల్లెలు బయటికి వచ్చి సాధారణ జీవితము జీవించుటకు చేయవలసిన కొన్ని మార్గములు...




### మీ చెల్లెలు

- మొదటగా కార్తిక్ వద్ద మాట్లాడుటను నివారించవలెను.
- మొబైల్ ఫోన్ Block చెయ్యవలెను.
- Social Media-లలో Status వేయుట, తమ వేదనను విరహమును తెలియజేయుట తప్పించవలెను.
- BE Final yearకొరకు చదువులో పూర్తి శ్రద్ధవహించుటకు ప్రయత్నం చెయ్యవలెను.
- Group – 2 పరీక్షకొరకు Preparationsను Side by side ప్రారంభించవలెను.
- మనము ఒక విషయములో పూర్తి శ్రద్ధ వహించునప్పుడు, ఇతర విషయములలో సమయము ఉండదు.

### మీ స్నేహితుడు

- కార్తిక్ మీ ఇంటికి వచ్చేదానిని కొంచెం తగ్గించవలెను.
- మొబైల్ ఫోనులో కాంచన నంబరును Block చెయ్యవలెను.
- తన విదేశీ ఉద్యోగవకాశములను Arrangements విషయములను పూర్తి శ్వాసతో ప్రయత్నం చెయ్యవలెను.
- తన కుటుంబము యొక్క ఋణ బాధలను తీర్చుటయే తన యొక్క ముఖ్యమైన ఉద్దేశము అనేదానిని మాటిమాటికి గుర్తుంచుకోవాలి.
- Fellingsకు స్థానమివ్వకుండ, Realityని చూసి జీవించుటకు ప్రోత్సహించండి.

ఎటువంటి సంబంధములోనైన విడిపోవుట అనేది వచ్చేటప్పుడు వేదనకరముగా ఉండును. కాని ఆ సంబంధమును కొనసాగించినట్లయితే వేదనతో పాటు సమస్యలు కూడ ఉంటుంది అనేదానిని కార్తిక్ మరియు కాంచనా గ్రహించవలెను.
మదన్, ఒక వేళ మీరు చెప్పే సలహాను కాంచనా మరియు కార్తిక్ వినని పక్షంలో ఎటువంటి విపరీతములు కలుగును అనేదానిని చెప్పండి. అనేక సందర్భాలలో స్పష్టమైన నిర్ణయం తీసుకొననందువలన కలిగే సమస్యలును పరిణామాలు, ప్రభావములు చాలా ముఖ్యము అనేదానిని మీరే వారికి ఎత్తి చెప్పవలెను.
నేటి యవ్వనస్థులు ప్రేమ వయస్సొచ్చాక ఎటువంటి పరిణామాలను ఆలోచించేది లేదు. దానిని గురించి వారికి చింత కూడ లేదు. Reality ని కన్నా emotions ఎక్కువగా ఉన్నందువలన దేనిని ఆలోచించే స్థాయిలో వారు ఉండరు.

### ఒకవేళ, వారు ద్దరు (K & K) ఈ సంబంధమును కొనసాగించినట్లయితే కలిగే సమస్యలు...

- మీ స్నేహితుడు కార్తిక్ యొక్క తప్పుడైన చర్యవలన మీ యొక్క కన్నవారు రగులుతూ లేవవచ్చును. అతని యొక్క స్నేహమును త్రుంచివేయి అని చెప్పే అవకాశము కలదు.
- కాంచన యొక్క చదువులో దుష్ప్రభావము ఏర్పడి, మధ్యలోనే ఆగిపోయే అవకాశము కలదు, Group-2 కల నిజమవుటకు అవకాశము లేదు.
- మీ యొక్క చెల్లెలు కాంచనా అనవసరమైన మానసిక ఒత్తిడికి గురయ్యేందుకు అవకాశము కలదు.
- మీ యొక్క 3 స్నేహితులు మధ్యలో అనవసరమైన సమస్యలతో విడిపోవుట సంభవించును.
- కార్తిక్ ఈ సమస్యల మధ్యలో విదేశలకు వెళ్ళకుండా, మానసిక ఒత్తిడికి గురయ్యేందుకు అవకాశము కలదు. ఇందువలన అతను కల అప్పులతో నిండిన జీవితము ఒక వైపు భారముగా మారుటకు అవకాశము కలదు.
- మదన్, మీ ఆలోచనలకు మీ చెల్లెలు కాంచన స్నేహితుడు కార్తిక్ వెళ్ళి లోబడి తమ చదువును, విదేశములో ఉద్యోగమును వెదకుటను పూర్తిశ్వాసతో చేసేటప్పుడు ఇతని యొక్క భవిష్యత్తు కల ప్రభావితమవ్వదు.
- ఇంకా కళాశాల చదివేటప్పుడు, జీవితభాగస్వామిని నిర్ణయించే పరిపక్వత మీ చెల్లెలికి ఉండకపోవచ్చును. ఇది ఒక విధమైన ఆకర్షణ. ఈ భావాలను వారు కొంచెం చక్కగా అర్థంచేసుకొన్నట్లయితే, అనేక సమస్యలను తప్పించవచ్చును.

▸ మీ స్నేహితుడు కార్తిక్ మొదటగా విదేశాలకు వెళ్ళి అతని యొక్క బాధ్యతలను సమస్యలను చక్కదిద్దుకొనుటకు ప్రేరేపించండి.

▸ మీ చెల్లిని చదువులో వారి యొక్క భవిష్యత్ కలయైనటువంటి ప్రభుత్వోద్యోగములో కూర్చొనుటలోను శ్రద్ధవహించవమని చెప్పండి. అదే సమయములో మీ యొక్క కన్నవారికి దీనిని చాకచక్యముతో చెప్పి, మీ యొక్క చెల్లెలిని ఈ సంబంధమునుంచి బయటికి వచ్చి ఇంత జీవితము జీవించేందుకు సహకరించేవిధంగా, వారివద్ద ప్రేమను చూపించుటకు వెళ్ళండి. అనవసరమైన మాటలతో గాయపరచవద్దు.

▸ కొన్ని నెలలు మీ చెల్లెలికి అవకాశమునిచ్చినట్లయితే వారే ఈ ఆలోచన మరియు సంబంధమునుంచి బయటికి వచ్చుటకు అవకాశము కలదు. కారణం మానసిక ఎక్కువగా ప్రభావితము వారికి కలిగియుండవచ్చును. ఆ తలంపులను మరచుటకు, మరలా చదువులోను ఇతర విషయములోను శ్రద్ధవహించుటకును వారికి సమయమునివ్వవలెను.

▸ మీరు నలుగురు కలిసి ప్రయత్నిస్తే ఎటువంటి సమస్య లేకుండా, ఈ సమస్య ముగింపునకు వచ్చుటకు అవకాశము కలదు.

▸ ఓపికతో ప్రయత్నించండి, తొందరపడవద్దు. మీరు ఓపికతో, జ్ఞానముతో ఈ పరిస్థితిని పరిష్కరించినట్లయితే ఏ బంధమునకు ప్రభావితము కలుగదు.

▸ మీ చెల్లెలి కల నిజమవుతుంది.

▸ మీ స్నేహితుని తలంపు నెరవేరును. విదేశమునకు వెళ్ళుట వలన అతని యొక్క ఋణగ్రస్తమైన జీవితము మారును.

▸ మీ స్నేహము కొనసాగును.

**ALL THE BEST!**

**"మేలును కోరి స్నేహితుడు గాయములు చేయును పగవాడు లెక్కలేని ముద్దులుపెట్టును". (సామెతలు. 27:6)**


యేసు విడిపించుచున్నాడు

# ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, 1st Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**సికింద్రాబాదులో**
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
9177835305

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.

మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,

**సహో. మోహన్ సి లాజరస్**



# ఇది కాదు Trendu...!

**హాయ్ ఫ్రెండ్స్! గడచిన 5 నెలలుగా ఒక యవ్వనస్థుడు తన యొక్క చర్యలలో ఎలా మాదిరిగా ఉండవలెను అని లేఖనాధారముగా చూసాము. ఈ నెల శీలములో ఎలా మాదిరిగ ఉండవలెను అని చూద్దాం.**

## శీలములో మాదిరి

నేటి రోజులలో trendగా ఉండె కొన్ని విషయములను, లేఖనమునకు వ్యతిరేకముగా ఉన్నదానిని మనము చూచుచున్నాము. ఈ లోకము యొక్క trendకు తగినవిధముగా మనము జీవితముకన్నా, లేఖనమునకు తగిన విధంగా జీవించేటప్పుడు మన యొక్క జీవితము ఆశీర్వాదకరముగా మారును.

నేటి రోజులలో midnight బిరియాణి, birthday party, week end parties అని పలు విషయములు trend అనే పేరులో యవ్వనస్థులను ఆకర్షించుచున్నవి. ఈ parties సమస్తములోను ఆటపాటలకు ప్రాముఖ్యత ఇవ్వబడినది. మగ ఆడ బేధము లేకుండా ఒకటిగా కలిసి త్రాగి, తందనాలాడి పలు పాప కార్యములలో పాలుపంచుకొనుచున్నారు. Just for fun అనే విషయము యవ్వనస్థుల మధ్యలో ఎక్కువగుచున్నది. లేఖనములో, 'నీ యవ్వనములో సంతోషించు, అయినను నీవు న్యాయతీర్పులో తీసుకొనిరాబడెదవు' అని ప్రసంగిలో వ్రాయబడియున్నది.

నాకు ప్రియమైన యవ్వనస్థుడా! ఒక వివాహ బంధమునకు వెళ్ళుటకు ముందుగా ఒక యవ్వన సహోదరుడా సహోదరి తన యొక్క శరీరమును పరిశుద్ధముగా కాపాడుకొనవలెను అనేదనిని లేఖనములో మనము చూచుచున్నాము. ఈ కాలములో కొందరు వివాహమునకు ముందు ఎలాగైన జీవించవచ్చును.

వివాహమునకు తరువాత నిజాయితీ ఉండినట్లయితే చాలును అని చెప్పుట లేఖనముచొప్పున మిక్కిలి తప్పుడైనది. అన్ని కాలములోను పరిశుద్ధతను కాపాడుకొనవలెను. యవ్వన సహోదరుడా, సహోదరి, నీ శీలము అతి ముఖ్యము. శీలము అనగా స్త్రీలకు మాత్రమే కాదు. పురుషులకు కూడా సంబంధించినది. లైంగిక పాపము మిక్కిలి ఘోరమైనది. ఈ శరీరమును మనము చెరిపివేసినట్లయితే ప్రభువే మనల్ని చెరిపివేయును అని లేఖనములో చూచుచున్నాము. ఏలయనగా ఈ శరీరము దేవుని యొక్క నివాసమైన ఆలయం. ఒకడు ఈ శరీరమునకు వ్యభిచారమునకు వేశ్యరికమునకు అశుద్ధతకు స్థానమిచ్చినట్లయితే, జీవితములో సమాధానమును చూడలేము. అనేకులు శరీరము చేత తప్పు చేసినట్లయితేనే తప్పు అని తలంచుచున్నారు. తమ యొక్క తలంపులో తప్పుడైన తలంపు ఉంచుకొని వచ్చినట్లయితే, అది ముగింపులో పావం చేయుటకు అనుగుణమైన కార్యముగా మారును.

మత్తయి 5వ అధ్యాయము, "ఒక స్త్రీని మోహపుచూపుతో చూచునప్పుడు మనము వ్యభిచార పాపము



చేయుచున్నాము" అని వ్రాయబడియున్నది. అలాగైతే మన ఆలోచనను మురికిచేసేటువంటి కార్యములో పాలుపంచుకొనకుండా ఉండుట ఆవశ్యకత. మన చుట్టూ పాపము నిండియున్నది. ఒక movie తీస్తేనో web series తీస్తేనో అందులో అశ్లీలతను ఉంచియున్నారు. అది యవ్వనస్థుల యొక్క హృదయమునందు వెళ్లునప్పుడు తప్పుడైన విషయములో వారిని పాలుపంచుకొనజేసి పరిశుద్ధతను చెరివిపివేయుచున్నది.

కాబట్టి ఈ విషయములో మిక్కిలి జాగ్రత్తగా ఉండండి, Live-in, friends for benefits అని ఇలా అలా జీవించవచ్చును అనేది Trend కాదు.

**అది మీ యొక్క జీవితమును చెరిపివేసే ఒక విషయం. బదులుగ పరిశుద్ధముగా జీవించి ఇతరులకు ముందు ఒక పరిశుద్ధ Trendను రూపొందించుదాం.**

# మంచి స్నేహితుడు



మనమందరి జీవితములో రక్త సంబంధములేకుండా ఒక ఉన్నతమైన సంబంధము స్నేహము అవుతుంది. ఒక చక్కనైన స్నేహాన్నికి వయస్సు, భాష, జాతీ, మతం ఏది ఆటంకము కాదు. ఒకరి యొక్క జీవితములోను స్నేహము యొక్క ప్రసిద్ధి చెందినది. ఒకరిని ఒకరు బాగా అర్థం చేసుకొనుటను ఆధారముగా కలిగేదే స్నేహము. మన దుఃఖములోను, సంతోషములోను పాలుపంచుకొనుటలో స్నేహితులు ముఖ్యమైన పాత్ర వహించుచున్నారు. పువ్వుతో చేరి వాసన వీచుటవలె, ఒక మంచి స్నేహితునితో కలిసినట్లయితే మనము జీవితము కూడ బలముపుంజుకొని గొప్పగామారును.



యేసు కపెర్నహూములో ఒక ఇంట్లో ఉండుటను విని, నలుగురు మనుష్యులు పక్షవాతముచేత కష్టపడే తన యొక్క స్నేహితులను మోసుకొని ఆయనవద్దకు వచ్చారు. "చాలమంది కూడియున్నందున వారాయనయొద్దకు చేరలేక, ఆయన యున్నచోటికి పైగా ఇంటి కప్పు విప్పి, సందుచేసి పక్షవాయువుగలవానిని పరుపుతోనే దింపిరి". (మార్కు 2 |4). ఈ చర్య అక్కడుండిన అనేక ప్రజలకు ఆశ్చర్యమును కలిగించింది. తన స్నేహితుని యొక్క జీవితము మారవలెను అని మంచి శ్రద్ధతో పనిచేసిన



వీరియొక్క పనిని, విశ్వాసమును చూసి యేసు వానిని స్వస్థపరచారు. మనమీద శ్రద్ధకలిగిన మంచి స్నేహితుడు దొరుకుట మనకు పెద్ద భాగ్యం. పక్షవాయువుగలవానికి నలుగురు మంచి స్నేహితులు ఉండినందువలన అతని జీవితము మారినది. మీ చుట్టు ఉండె స్నేహితులు మీ మీదను, మీ జీవితము మీదను శ్రద్ధకలిగినవారిగా ఉండినట్లయితే, మీ యొక్క జీవితము కూడ గొప్పగా మారును. కాబట్టి స్నేహితులను ఎన్నుకొనునప్పుడు మిక్కిలి శ్రద్ధతో ఉండవలెను. స్నేహితుల ద్వారా మనకు హస్తాన్నిచ్చి సహాయము చేయుటకు సాధ్యపడుతుంది;

మనల్ని మోసపుచ్చుటకును సాధ్యపడును అనే విషయాన్ని గుర్తుంచుకొనవలెను.


నేడు విస్తారమైన యవ్వనస్థులు తమ యొక్క తల్లిదండ్రులయొక్క మాటలను చెవినిపెట్టకుండ, స్నేహితుల యొక్క మాటలను విలువనిచ్చి జీవితమును కోల్పోయి తప్పుడైన మార్గములో వెళ్ళుచున్నారు. మోసపోకుడి. దుష్టసాంగత్యము మంచి నడవడిని చెరుపును. (1 కొరింథీ. 15:33). సొలొమోను తన పితరులతో నిద్రించిన తరువాత అతని స్థానములో



అతని కుమారుడైన రెహబాము రాజయ్యాడు. అతడు పెద్దవారి మాటలను చెవినిబెట్టకుండ, అయితే అతడు పెద్దలు తనతో చెప్పిన ఆలోచనను నిర్లక్ష్యపెట్టి, తనతోకూడ పెరిగిన యౌవనులను పిలిచి ఆలోచననడిగి (1 రాజులు. 12:8) తప్పుడైన నిర్ణయము తీసుకొన్నట్లయితే ఇశ్రాయేలు యొక్క రాజ్యము రెండుగా చీలిపోయినది. తప్పుడైన స్నేహితుల యొక్క సలహాలు నడిపింపుదల రెహబాము జీవితములో దేవుని ప్రణాళికను ఉద్దేశమును ఆటంకపరచి అతని జీవితమును చెరిపివేసినది. మీరు తప్పుడైన స్నేహితులయొక్క సలహాలకు స్థానమిచ్చినట్లయితే మీ మీద దేవుడు కలిగియున్న ప్రణాళిక నెరవేరకుండా పోవును.

ప్రపంచ పరుగు పందెములో సిద్ధహస్తునిగా వెలిగిన బెన్ జాన్సన్ తన యొక్క స్నేహితుని యొక్క తప్పుడైన సలహాకు స్థానమిచ్చి మత్తు పదార్థమును ఉపయోగించినందువలన అతడు పొందుకొనిన బంగారు పతకాలు తీసివేయబడి 2 సంవత్సరములు నిషేధించబడ్డాడు. 2 సంవత్సరములకు తరువాత మరలా పోటీలో కలుసుకొనిన తరువాత మరలా మత్తు పదార్థమును వినియోగించినందువలన జీవితకాల నిషేధం విధించబడి, తన జీవితకాల లక్ష్యమును కోల్పోయారు. తన యొక్క స్నేహితుని యొక్క తప్పుడైన సలహా అతని యొక్క జీవితమును పూర్తిగా మార్చి చిన్నాబిన్నం చేసింది. కాబట్టి సరైన మంచి స్నేహితులను ఎంపిక చేసుకొని వారితో మాట్లాడుటకు ప్రయత్నించండి. మీ జీవితము ప్రత్యేకంగా ఉండును. బాగా ప్రేమించి మెలిగే స్నేహితులు కూడ కొన్ని సందర్భాలలో శత్రువులుగా మారుట కలదు. కాని యేసు అన్ని సమయములలో మనల్ని ప్రేమించే మంచి స్నేహితునిగా ఉన్నారు. మనల్ని ప్రేమించే మంచి స్నేహితునిగా ఉన్నారు. మిమ్మల్ని నన్ను ప్రేమించినందువల్లనే తన ప్రాణాన్నే మనకొరకు అనుగ్రహించారు. తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు. (యోహాను 15:13) అనెను.

**నాకు ప్రియమైన స్నేహితుల్లారా! యేసు ఒక్కరే మీ జీవితములో కలిగే శ్రమలోను సంతోషములోను ఎల్లప్పుడు మీతో ఉండే మంచి స్నేహితుడు. లోకములో ఉండే స్నేహితులు మిమ్మల్ని మరచినను, యేసు ఎల్లప్పుడు మిమ్మల్ని మరువడు. ఈ లోకములో ఎంతమంది స్నేహితులున్నను, మిమ్మల్ని నిరంతరముగా ప్రేమించతగిన మంచి స్నేహితుడు యేసు ఒక్కరు మాత్రమే!**



# నేను ఒక ప్రార్థన వీరుడిని





**నాకు మిక్కిలి ప్రేమకలిగిన తమ్ముడు, చెల్లెలు!**

గడచిన 6 నెలలుగా నేను ఒక ప్రార్థనా వీరుడిని అనే శీర్షికలో బ్రతిమలాడు ప్రార్థన, వేడుకొను ప్రార్థన, కన్నీటి ప్రార్థన, ఉపవాస ప్రార్థన, ఉత్తరవాదముతో చేయు ప్రార్థన, పోరాట ప్రార్థన అని పలువిధములైన ప్రార్థనలను గురించి చూశాము. ఈ నెల ఎలియా ఎలా శ్రద్ధతో ప్రార్థించాడు, ఎందుకొరకు ప్రార్థించారు, అతని యొక్క శ్రద్ధతో కూడిన ప్రార్థనకు జవాబు లభించిందా అనేదానిని గురించి మనము చూడబోవుచున్నాము.


## శ్రద్ధకలిగిన ప్రార్థన

**ఏలీయా మనవంటి స్వభావముగల మనుష్యుడే; వర్షింపకుండునట్లు అతడు ఆసక్తితో ప్రార్థన చేయగా మూడున్నర సంవత్సరములవరకు భూమిమీద వర్షింపలేదు. (యాకోబు 5:17).** ఏలియా ప్రవక్త మనవలే సాధారణ మనిషిగా ఉండినను, అతడు ప్రార్థించినప్పుడు, మూడు సంవత్సరములు ఆరు నెలలు భూమి మీద వర్షము కురవలేదు అని లేఖనములో మనము చూచున్నాము.

ఏలియా పెద్ద ప్రార్థన చెయ్యలేదు. ఆయన యొక్క ప్రార్థన చిన్నదిగానే ఉండినది, శ్రద్ధగా ప్రార్థించారు. దేవుడు ఆ ప్రార్థనను ఆలకించి సమాధానమునిచ్చారు.

"...ఇశ్రాయేలీయులమధ్య నీవు దేవుడవై యున్నావనియు, నేను నీ సేవకుడనై యున్నాననియు, ఈ కార్యములన్నియు నీ సెలవుచేత చేసితిననియు ఈ దినమున కనుపరచుము. యెహోవా, నా ప్రార్థన ఆలకించుము; యెహోవావైన నీవే దేవుడవై యున్నావనియు, నీవు వారి హృదయములను నీతట్టుకు తిరుగచేయుదువనియు ఈ జనులకు తెలియునట్లుగా నా ప్రార్థన అంగీకరించుము". (1 రాజులు 18":36-37).

బయలుయొక్క నాలుగువందల యాబదిమంది ప్రవక్తలు ముందుగా ఒకే మనిషిగా నిలబడి ఏలియా ప్రవక్త, "నీవే దేవుడవైయున్నావు" అనేదానిని నిరూపించుటకు ఒక చిన్న ప్రార్థననే చేశారు. కాని అది శ్రద్ధతో కలిగిన ప్రార్థన. ఆయన ఇలా ప్రార్థించిన ముగించిన వెంటనే "అతడు ఈలాగున ప్రార్థన చేయుచుండగా యెహోవా అగ్ని దిగి, దహనబలి పశువును కట్టెలను రాళ్లను బుగ్గిని దహించి కందకమందున్న నీళ్లను ఆరిపోచేసెను." (1 రాజులు. 18:38) అని చదువుచున్నాము. మన ప్రార్థనలు చిన్నవైనను, శ్రద్ధకలిగినదిగా ఉండవలెను. దీర్ఘకాలిక ప్రార్థన చెయ్యవలసిన అవసరము లేదు. అందుకొరకు సమస్త సమయములలో శ్రద్ధతో ఉండవలెను అని అర్థం కాదు. చిన్నవిగా ఉండినను, శ్రద్ధతో, విశ్వాసముతో, దేవుని మీద పూర్తి నమ్మకముతో ప్రార్థించినప్పుడు దేవుని వద్దనుంచి ఖచ్చితముగా సమాధానమును పొందుకొనుటకు సాధ్యమవుతుంది.



ఏలియా, ప్రవక్తయైనను, ఆయన యొక్క శ్రమల మార్గములో, క్షామముల మధ్యలో వెళ్ళారు. "చాలు ప్రభువా, నా ప్రాణమును తీసుకొనండి" అనే స్థాయికి ఏలియా త్రోసివేయబడ్డారు. ఆ స్థాయికి యెజెబెలు నిమిత్తము ఆయనకు భయపెట్టుట సంభవించినది. కారణం, ఏలియా మనవంటి శ్రమకలిగిన మనిషిగా ఉండినను, దేవుడు ఏలియాను వదలలేదు, ఏలియా దేవుడిని వదలలేదు.

**ఏలియా విశ్వాసము కలిగినవ్యక్తి:** విశ్వాసముతో మరణించిన బిడ్డను సజీవముగా లేపెను.

**ఏలీయా వినయముకలిగిన వ్యక్తి:** ప్రభువు క్షామము కలిగినప్పుడు వాగు దగ్గరకు వెళ్ళి నివసించుము అని చెప్పేటప్పుడు, అందుకు లోబడ్డారు. వితంతువు ఇంట్లో వెళ్ళి నివసించుము అని చెప్పేటప్పుడు, దానికి కూడా లోబడ్డారు.

**ఏలీయా ధైర్యము కలిగినవ్యక్తి:** బయలు దేవత అయినట్లయితే బయలు సేవించండి, ప్రభువు దేవుడైతే ప్రభువును సేవించండి అని ప్రజలకు ముందుగాను ఆహాబు రాజుకు ముందుగాను గర్జించెను.

**ఏలీయా అతిపెద్ద ప్రార్థన వీరుడు:** వర్షము కురవకుండునట్లు, వర్షము కురియుటకును శ్రద్ధతో ప్రార్థించెను. ప్రభువు ఆయన యొక్క ప్రార్థనను ఆలకించారు. ఏలీయా ఆకాశమునుంచి నిప్పును దింపినవారు, పలు అద్భుతములను చేసిన వ్యక్తి, రాజును కూడ ఎదిరించి నిలబడుటకు సంశయించని వ్యక్తి, బయలు దేవతలను నిర్వీర్యము చేసిన వ్యక్తి, పరిశుద్ధాత్ముని అభిషేకముచేత నింపిన వ్యక్తి, అతిపెద్ద ప్రవక్త అని పిలబడినవ్యక్తి.

## ఏలీయా ప్రార్థించిన అయిదు ప్రార్థనలు:

✦ ఇశ్రాయేలు ప్రజలు బయలు సేవించినప్పుడు దేశములు వర్షము కురవకుండా ఉండునట్లు ఏలియా ప్రార్థన చేసెను. దేవుడు జవాబునిచ్చారు. (యాకోబు. 5:17)



✦ వర్షము కురవనందువలన కరువు ఏర్పడినది. క్షామకాలమున తనకు సహకరించిన సారెపతు వితంతువు యొక్క కుమారుడు మరణించినప్పుడు ప్రాణము తిరిగి వచ్చుటకు ఏలీయా ముమ్మారు ప్రార్థన చేసెను. దేవుడు ప్రాణముననుగ్రహించెను (1 రాజులు.17:21-22).

✦ ప్రభువు దేవుడా బయలు దేవుడా అని పరిస్థితి నెలకొన్నప్పుడు ప్రభువే దేవుడు అని ఇశ్రాయేలు ప్రజలు చూచునట్లు ఏలీయా ప్రార్థన చేశారు. దేవుడు అగ్ని ద్వారా సమాధానమిచ్చాఋ (1 రాజులు.18-36-37).

✦ దేశములో వర్షము కురియునట్లు మోకారిల్లు వంగి ఏలీయా ఏడు మార్లు ప్రార్థన చేసెను. దేవుడు వర్షమును కురియజేసెను (1 రాజులు. 18:42-45).

✦ యెజెబేలు హత్య చేయుటకు మనుష్యులను పంపినప్పుడు, చాలును ప్రభువా నా ప్రాణమును తీసుకోండి అని ఏలీయా ప్రార్థించారు. దేవుడు ఏలీయాకు సమాధానమునివ్వలేదు. ప్రాణమును కూడా తీసుకొనలేదు. బదులుగా సజీవునిగా పరలోకమునకు తీసుకొనిపోయెను (1 రాజులు. 19:4).



**ప్రియమైన యవ్వనస్థుడా!**

**ఏలీయా ప్రార్థించిన అయిదు శ్రద్ధగల ప్రార్థనకు దేవుడు సమాధానమునిచ్చారు.**

**ఏలియా వలె గొప్ప విషయములను పొందుకొనుటకు శ్రద్ధగా ప్రార్థించినట్లయితే, మన యొక్క ప్రార్థనలకు ఖచ్చితంగా దేవుడు సమాధానమునిచ్చును.**

# సంచలన వార్తలు

**Hi friends,**

**అందరు ఎలా ఉన్నారు? సంచలన వార్తలు అనే శీర్షికలో మరల మిమ్మల్ని కలుసుకొనుటలో నాకు చాలా సంతోషం!**

**ఈ నెల ఒక క్రొత్త సంచలన వార్తతో నేను మిమ్మల్ని Meet అయ్యేందుకు వచ్చియున్నాను.**

కాని అందుకు ముందుగా మన లేఖనములో బబులోనుకు బానిసగా కొనిపోబడిన దానియేలు, షద్రకు, మేషాకు, అబేద్నెకో అనే వారు ఆ దేశము యొక్క చరిత్రను మార్చివేసి ఆ దేశమును పరిపాలించేవారిగా మారినది, వారు మన యొక్క దేవుని యొక్క పరాక్రమమును, శక్తిని ఆ దేశమునకు తెలియజేసి, ఎందుకు ఆ దేశము యొక్క అధికారులను కూడ దేవుని వైపుగా త్రిప్పినదానిని చూచుచున్నాము. ఒక రోజు రాజైన నెబుకద్నెజరు తన యొక్క విగ్రహమును సాగిలపడమన్నప్పుడు షద్రకు, మేషాకు, అబేద్నెకో అనబడేవారు ఆ ఆజ్ఞను తృణీకరించి భయములేకుండా తమ జీవముగల దేవుడైన ప్రభువును మాత్రమే సాగిలపడెదము అని చెప్పారు. అందువలన కోపగించుకొనిన నెబుకద్నెజరు గారిని



అగ్నిగుండములో వేశారు అందువలన ఆ 4 గురు అందులో సంతోషముగా, ఎటువంటి హానిలేకుండా సంచరించుటయు వారితో పాటు నాలుగవ వ్యక్తిగా ఒకరు సంచరించుచుండుటను చూచిన నెబుకద్నెజరు, ఆశ్చర్యపడి మన యొక్క దేవుడైన యెహోవ మీద నమ్మకముంచి, ఆయనను తన దేవునిగా అంగీకరించుటను మనము చదువుచున్నాము.

రాజైన నెబుకద్నెజరు రక్షించబడుటకు ఆ 4 యవ్వనస్థులు దేవుని మీద కలిగియున్న సంకల్పము, ఎటువంటి పరిస్థితిలోను

Compromise కాకుండుటయే కారణం. కాని ఇప్పుడు గల యవ్వనస్థులు అనేక పరిస్థితులలో దేవుని కొరకు సంకల్పాన్ని చూపించకుండా compromise అవుగుచున్నారు.

*సరే రండి... ఇదే విధంగా అద్భుతము నేడు జరుగునా? అని ఆలోచిస్తున్నప్పుడే, అమ్హెర్స్ట నగరమునుంచి మనకు ఒక సంచలనకరమైన వార్త లభించింది.*

*కార్ట్రైట్ అనే వ్యక్తి 70 సరివత్సరములుగా సువార్తను ప్రకటించుచువచ్చిన గొప్ప ప్రసంగీకుడు. ఒక రోజు అతనిని ఒక మెథడిస్టు ఆలయములో మాట్లాడమని కోరారు. ప్రసంగమునకు ముందు ఒక పాట పాడెదరు కదా? ఆ సమయములో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఆండ్రె జాక్సన్ అనేయక్తి ఆలయమునకు వచ్చి ఒక కుర్చీలో కూర్చొన్నారు. దీనిని చూసిన ఆలయ గురువుగారు బోధకుని వద్దకు వెళ్ళి, అధ్యక్షుడు వచ్చియున్నారు, ఆయన చింతించే విధంగా ఏమి చెప్పకండి అని హెచ్చరించారు.*



*కార్ట్ రైట్ బోధకుడు ఆ రోజు మారుమనస్సును గురించి మాట్లాడారు. అధ్యక్షుడు వచ్చియున్నారు అని కొంచెం కూడ భయపడలేదు. సందేశంలో మారుమనస్సు పొందనట్లయితే నాశనము కలుగుట నిశ్చయము. మారుమనస్సు పొందుటకు సాధారణ మనుష్యునికి నాశనము కలుగుట వలె, మారుమనస్సు పొందని అధ్యక్ష్యునికి నాశనము కలుగునని హెచ్చరించారు.*

*సంఘ అధ్యక్ష్యునికి వణుకు కలిగింది. కాని సందేశమునిచ్చిన కార్ట్ రైట్‌కు కొంచెం కూడ భయములేదు, సందేశమును విన్నటువంటి అధ్యక్షుడును కోపపడలేదు. బదులుగ, ఆరాధన ముగిసినవెంటనే అధ్యక్షుడు జాక్సన్ బోధకుడిని వెదకి వెళ్ళి అతని ద్వారా బయలుపరచబడిన దేవునికొరకు కృతజ్ఞత చెల్లించారు. నాటినుంచి ఇద్దరు స్నేహితులయ్యారు. కార్ట్ రైట్, అధ్యక్షుడిని ప్రతి అడుగు క్రీస్తు వద్దకు నడిపించారు. జాక్సన్ నిజమైన క్రైస్తవుడై, ప్రసిద్ధిగాంచిన అధ్యక్షుడు అని పేరు పొందుకొన్నారు. మనుష్యునికి భయపడినవాడు శక్తివంతమైన భోధకునిగా ఉండుట అసాధ్యము. పిరికివారు ప్రభువు యొక్క సేవకునిగా ఉండుటకు అసాధ్యము. "ఎవడును తరుమకుండనే దుష్టుడు పారిపోవును నీతిమంతులు సింహమువలె ధైర్యముగా నుందురు." (సామెతలు 28:1).*

గ్రడ్డివారు చూచుట, వ్యాధిగ్రస్థులు స్వస్థపరచబడుట, అవసరతలు తీర్చబడుట మాత్రమే అద్భుతమా? లేదు, మనుష్యుడు రక్షించబడుటకూడ అద్భుతమే కదా. అది కూడ అధికారములో ఉండేవారు రక్షించబడుట అరుదైన విషయం. కాబట్టి వారు రక్షించబడినట్లయితే అది అతిపెద్ద అద్భుతమే కదా.

ఈ శీర్షికను చదువుచున్న మిమ్మల్ని దేవుడు రాజులకు ముందుగను, అధికారులకు ముందుగను నిలుపుటకు సిద్ధముగా ఉన్నారు. మీ ద్వారా వారికి రక్షణను అనుగ్రహించబోవుచున్నారు. కాని అందుకు ఆటంకముగా ఉన్నటువంటి భయమును మనకు చెదరగొట్టవలెను. కార్ట్రైట్ అనే ప్రసంగీకుని యొక్క భయములేని ఆ గుణమే ఒక దేశమునకు నిజమైన, మంచిప్రసిద్ధిగాంచిన క్రైస్తవ, అద్యక్షుడిని ఇచ్చినది. ప్రసిద్ధిగాంచిన నాయకులు రూపొందుట క్రైస్తవ యవ్వనస్థులైన మన చేతిలోనే ఉన్నది. ఏమి friends దేశమును మార్చుటకు మీరు Readyనా?

(వార్తలు కొనసాగును...)

# ప్రార్థించే హస్తముతో

## ఆగష్టు 2025





1 ఇండియాలో మొత్తంలో మధ్యాన్నికి బానిసైనవారిలో సుమారి 16 కోట్లమందిలో 7.5% మంది మహిళలు. మధ్యపాన అలవాటు బానిసైయున్నారు వారు విడుదలపొందుకొనునట్లు ప్రార్థించుదాం.

2 పాఠశాల కళాశాలకు వెళ్ళుచున్నటువంటి విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసై తమ జీవితమును ప్రశార్థకముగా చేసుకున్న విద్యార్థులు విడిపించబడునట్లు ప్రార్థించుదాం.

3 మత్తు బానిసవుటవలన విద్య, ఉద్యోగము మరియు భవిష్యత్తును కోల్పోయి నిలబడే యవ్వనస్థుల మారుమనస్సు పొందుకొనునట్లు ప్రార్థించుదాం.

4 మత్తుపదార్థాల విక్రయముద్వారా ఎక్కువ ఆదాయమును ఆర్జించే ఆంధ్రా, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో సంపూర్ణ మధ్యపాన నిషేదం అమలుచేయునట్లు ప్రార్థించుదాం.

5 జాతీయ స్థాయిలో 45%కన్నా ఎక్కువైన మధ్యపాన విక్రయము జరిగే రాష్ట్రాలలో ఉండే ముఖ్యమంత్రల యొక్క హృదయములో దేవుడు పెద్ద మార్పులను తీసుకొనివచ్చునట్లు ప్రార్థించుదాం.



6 ఉద్యోగ అవకాశమును కోల్పోయి, ఆదాయము లేనప్పుడు కూడ మధ్యపానము తీసుకొనుటకు దొంగలించుట, దోచుకొనుట వంటి చర్యలలో పాలుపంచుకొనువారు మారుమనస్సు పొందుకొనునట్లు ప్రార్థించుదాం.

7 మత్తుపదార్థాల వలన సంవత్సరాన్నికి 30 లక్షలమంది, నిమిషమునకు 6మంది మరణించే స్థాయి మన దేశము నుంచి మార్చబడుటకు ప్రార్థించుదాం.

8 మధ్యపానము సేవించుటవలన మూత్రపిండములో, నోటి క్యాన్సర్, కణితలకు సంబంధించిన రోగములు, జ్వరమురోగము మరియు పలు రోగములలో తాకబడి సుమారు ఒక కోటి మంది స్వస్థత పొందుకొనునట్లును, త్రాగుడు అలవాటును వదిలివేయుటకును ప్రార్థించుదాం.

9 ఇండియాలో 8 నిమిషములకు ఒక మహిళ గర్భసంచి క్యాన్సర్ చేత ప్రాణాలు కోల్పోవుచున్నారు. సంవత్సరమునకు 2.80 లక్షలమంది మహిళలు ప్రాణాలు కోల్పోవుట నివారించబడునట్లు ప్రార్థించుదాం.

10 క్యాన్సర్ రోగముచేత ప్రభావితమయి ప్రాణమునకు పోరాడి చికిత్సపొందుచున్న అందరు సంపూర్ణ స్వస్థపొందుకొనునట్లు ప్రార్థించుదాం.

11 క్యాన్సర్ రోగము లేని ఒక నూతన సమాజాన్ని ఏర్పరుచుటకును, ప్రభుత్వము అందుకొరకైన మందులు ఆటంకములేకుండా లభించునట్లు ఏర్పాట్లు జరుగునట్లు ప్రార్థించుదాం.

12 ప్రపంచస్థాయిలో గడచిన 11 సంవత్సరములకు ముందు 71.3 కోట్లుగా ఉండిన ప్రజల సంఖ్య ప్రస్తుతం 83.8 కోట్లుగా హెచ్చించబడియున్నది. ఈ కరువు పరిస్థితి మార్చబడుటకు ప్రార్థించుదాం.



13 గుజరాతులో మూడింటిలో ఒక వంతు కుటుంబికులు అనగా 31 లక్షలమంది కుటుంబములు ఆర్థికరేఖకు దిగువనున్నారు. గుజరాత్ రాష్ట్రముయొక్క కరువు పరిస్థితి మార్చబడుటకు ప్రార్థించుదాం.





**14** తమిళనాడులో ప్రభుత్వ ఉద్యోగము కొరకు వేచియుండు 35.35 లక్షలమందికి చదువుకు తగిన ఉద్యోగము ప్రభుత్వము అందించునట్లు ప్రార్థించుదాం.

**15** ప్రభుత్వ ఉద్యోగము కొరకు అభ్యర్థించి వేచియుండే 18 వయస్సు మొదలుకొని 25 వయస్సు వరకు గల 7,58,639 యవ్వనస్థులకు తగిన అవకాశము ఉద్యోగవకాశము లభించునట్లు ప్రార్థించుదాం.

**16** ప్రపంచ స్థాయిలో 10 కోట్లకన్నా ఎక్కువమంది పట్టభద్రులు ఉండే ప్రథమ దేశము ఇండియా. కాని ఉద్యోగవకాశమును అందించుటలో వెనుకబడి ఉండే ప్రభుత్వము, శక్తివంతమైన పరిస్థితిని పొందుటకు చర్యలు తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

**17** ప్రభుత్వము కార్యాలయములో ఖాళీ స్థానములను భర్తీచేయుటకు, ఉద్యోగముకొరకు వేచియుండు యవ్వనస్థులకు ఉద్యోగవకాశములను ఇచ్చి వారి భవిష్యత్తు ఆశీర్వదించబడుటకు ప్రార్థించుదాం.



**18** అహమదాబాద్ – లండన్ ఏర్ ఇండియా విమానములో ప్రయాణముచేయబోవు 242 ప్రయాణికులు విపత్తుకు గురయ్యి మరణించిన కుటుంబముల యొక్క ఆదరణకొరకు ప్రార్థించుదాం.

**19** విమాన విపత్తులు జరగకుండా ఆటంకపరచబడుటకు ప్రార్థించుదాం.

**20** విమాన శారధులు, ఎయిర్ హోస్టెస్ మరియు వైమానిక రంగంలో ఉండే ప్రతియొక్కరు యేసయ్యను అంగీకరించునట్లు ప్రార్థించుదాం.

**21** ఇండియాలో గల 34 అంతర్జాతీయ విమాన నిలయములు కాపాడబడునట్లు ప్రార్థించుదాం, విమానములు సరిచేసి సరైన విధంగా వినియోగించబడుటకును ప్రతియొక్కరికి దేవుని జ్ఞానము కలుగునట్లును ప్రార్థించుదాం.

**22** 20242వ సంవత్సరం 1374 భూకంపములు ఏర్పడి దేశములను కదిలించింది. ఇక రాబోవు రోజులలో భూకంపములు ఏర్పడకుండ ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.

**23** గడచిన సంవత్సరములలో భూకంపములో చిక్కుకొని సుమారుజ 550 మంది మరణమునకు గురవుటతో, దుష్ప్రభావములు కలిగినది. ఇటువంటి సంఘటనలు జరుగుట ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.

**24** ప్రపంచం మొత్తం ఎక్కువగుచున్న భూమి ఉష్ణోగ్రత్త కారణముగా కలిగే ప్రకృతి వైపరీత్యములు ఆటంకపరచబడుటకును, ప్రజలయొక్క జీవము కాపాడబడునట్లు ప్రార్థించుదాం.





**25** ప్రపంచం మొత్తం ఘోరమైన ఆకలిచేత ప్రభావితమైన 34 కోట్లమందికి ఆహారము లభించునట్లు ప్రార్థించుదాం.

**26** ఆకార లేమికారణముగా 18 దేశములనుంచి వలసవెళ్లిన 96 కోట్లమంది ప్రజలు ఆ యా దేశములకు వెళ్ళి జీవించుటకు ప్రార్థించుదాం.

**27** ఆహార లేమికారణముగా ఉండే ఋతుమార్పిడి కారణముచేత వ్యవసాయము ప్రభావితము కాకుండునట్లు ప్రార్థించుదాం.


**28** ఆహారము లేకుండా తపించే ప్రజలకు ప్రభుత్వము ఆహార పదార్థాలు ఇచ్చుటకును, క్షామ మరణములు తగ్గించబడునట్లును ప్రార్థించుదాం.

**29** పరిశుద్ధాత్ముడు శరీరులందరిమీద ఆత్మను కుమ్మరించునట్లు ప్రార్థించుదాం.

**30** ప్రపంచమంతట గల పరిశుద్ధసంఘములలో ఉజ్జీవము కలుగునట్లు ప్రార్థించుదాం.

**31** సంఘములకు వ్యతిరేకముగా లేచే శత్రువుయొక్క శక్తులను నశించునట్లును, సంఘములు కాపాడబడునట్లును ప్రార్థించుదాం.





# ఉజ్జీవపు విత్తనములు !

గడచిన నెల మేరీ స్లేసర్ గారు ప్రభువు మీద కలిగియున్న ప్రేమ నిమిత్తము ఆఫ్రికాలోనే ఉండి పలు సవాళ్ళను ఎదుర్కొని అనేకులను క్రీస్తు కొరకు ఆదాయపరచారు అని చూశాము. ఈ నెల, కన్నవారి యొక్క వ్యతిరేకతను మీరి తన చేతిలో ఉండిన 70 డాలర్ ధనముతో బయలువెళ్ళి నేటికి మిషనరీగా ఉండే ఒకరిని గురించి చూద్దాం.





బ్రూస్ ఓల్సన్

చిన్నవయస్సునుంచే క్రీస్తుని అంగీకరించిన. పురుస్ ఒల్సన్ అనే యవ్వనస్థుడు, తన యొక్క 15వ వయస్సులో దక్షిణ అమెరికాలో, క్రీస్తుని ఎరుగని ప్రజల గురించి ఎరిగి వారికొరకు ప్రార్థనతో, ఆ ప్రజలను గురించిన పూర్తి వివరములను సేకరించుటకు ప్రయత్నించారు. 1961వ సంవత్సరం తన యొక్క 19వ వయస్సులో దేవుని యొక్క ఆహ్వానమును గ్రహించి, కన్నవారి యొక్క వ్యతిరేకతను దాటుకొని, తన యొక్క చేతినుంచి 70 డాలర్ ధనముతో వెనుజుల్లా అనే నగరమునకు మిషనరీగా వెళ్ళారు. చేతిలో ఉండిన ధనము త్వరగా ఖర్చవ్వగా, వేరేమార్గములేకుండా పూర్తిగా దేవుడినే ఆనుకొన్నారు. అక్కడున్నప్పుడు స్పానిష్ భాశను నేర్చుకున్నారు.

మోట్టిలోన్ అనే ఆదివాసులు ఎటువంటి నాగరికత తెలియనివారిగా, అన్యులు వారిని కలుసుకొనుటకు అనుమతించనివారుగా జీవించుచున్నారు అని తెలుసుకున్నప్పుడు, వారిని గురించిన భారం ఆ యవ్వనస్థునిలో కలిగినది. ఆ సమయములో అన్యులందరు వెనువెంటనే వెనుజుల్లా దేశమును వదిలి బయటికి వెళ్ళవలెను అనే ఆజ్ఞ జారిఅయినది. ఏమి చేసేది అని తెలియకుండా ఆ యవ్వనస్థుడు తపించినప్పుడు, హాస్టల్ లో గల ఒకరు, దక్షిణ అమెరికాలో బసచేయుటకు, ఆదివాసి ప్రజల మధ్యాలో పరిచర్య చేయుటకు సహకరించారు.

ఒకరోజు ఒక మార్గదర్శి యొక్క సహకారముతో మోట్టిలోన్ ఆదివాసులను వెదకి దట్టమైన అడవిలోనికి పలురోజులు ప్రయాణించారు. ఆ స్థలమునకు చేరినవెంటనే "మోట్టిలోన్ ఆదివాసులు జీవించే స్థలము ఇదే" అని చెప్పుకొని అక్కడ మార్గదర్శి అదృశ్యమైపోయారు.

ఆ యవ్వనస్థుడు ప్రయాణమును కొనసాగించుచున్నప్పుడు 6 అడుగుల బాణము దూసుకొని వచ్చి ఆయన యొక్క తొడలో గుచ్చినది. వెంటనే కళ్ళుతిరిగి క్రింద పడ్డారు. కళ్ళు తెరచి చూసినప్పుడు, పలువురు ఈటెలతో అతని చుట్టుకొని నిలబడియున్నారు. నాయకుడు లేనందువలన అతనిని ఒక ఇంటిలో ఉంచియున్నారు. రెండు రోజులు వేచియుండిన ఆ యవ్వనస్థుడు వేటకు వచ్చిన కొందరిద్వారా కాపాడబడి, ఒక వైద్యశాలలో చేర్చబడ్డారు. రెండు వారాలలో మంచి స్వస్థతను పొందుకొని, కలిగిన శ్రమలు చూసి వెనుతిరగకుండా, ఎలాగైన యేసయ్యను ప్రకటించవలెనని ప్రయాణించి మరలా ఆ మోట్టిలానా ఆదివాసులను కలుసుకొనుటకు వెళ్ళినప్పుడు, ఒక పొద వెనకాల ఐదుమంది ఆదివాసి యవ్వనస్థులు బాణములతో నిలబడుటను చూశారు. వారిని చూసి ఒల్సన్ వెనక్కుతగ్గారు. కాని వారు ఒల్సన్ నాయకుని వద్దకు తీసుకొని వెళ్ళారు. ఒల్సన్ పచ్చకామెర్ల రోగముచేత ప్రభావితమైనందువలన వెళ్ళే మార్గములోనే కళ్ళుతిరిగి పడ్డారు. అయినను మోసుకొని నాయకుని వద్దకు వెళ్ళారు. వారిని చంపకుండ తనకుతానుగానే చావని అని వారు జీవించే గొప్ప పందిరి వంటి ఇంటిలో పండుకోబెట్టారు. మర్లఆ అందరు నిద్రించేటప్పుడు అక్కడనుంచి మెల్లగా లేచి నడుచుకుంటు బయటికి వచ్చి పడ్డారు. మిట్ట మధ్యాహ్నమందు ఒక మనుష్యుడు పండుకొనియుండుటను చూసి, వైమానికుడు ఒకరు హెలికాప్టర్ కిందికి దిగి అతనిని కాపాడారు. దీనిని దాగియుండి చూసిన ఆ ప్రజలు ఆకాశాన్ని రక్షించే గ్రద్ధ అతనిని మోసుకొని వెళ్ళినది అని తలంచారు. తరువాత వారమే మంచి స్వస్థతను పొందుకొని అదే గ్రామమునకు వెళ్ళి, అక్కడ గనేరియాతో ప్రభావితమైనవారికి మందులిచ్చి స్వస్థకలిగినవెంటనే, ఆ గ్రామ నాయకుడు మరియు అక్కడ జీవించే ప్రజలు అతనికి స్నేహితులయ్యారు. ఇతనికి మర్యాదలిచ్చుటకు ప్రారంభించారు.

మోట్టిలోన్ ప్రజలు డిపోడిపో అనే దేవుడికి సాగిలపడేవారు. ఆయన సువార్తకు తరువాత గల మహా గొప్ప జీవించుచున్నారు అనేదే వారి యొక్క నమ్మకము. ఒల్సన్ డిపోడిపోను వుంచి, దేవుడు మిక్కిలి ప్రేమకలిగినవారు, ఆయన డిపాడిపాలాన్ ప్రజలతో జీవించుటకు ఇష్టపడుచున్నారు. కాబట్టి తన కుమారుడైన యేసు క్రీస్తుని ఈ ప్రపంచాన్నికి పంపారు, ఆయన మన యొక్క పాపముల కొరకు మరణించి, జీవించారు, మీరు పాపములను ఒప్పుకొని అతనిని అంగీకరించినట్లయితే డిపాడిపాయొక్క గుడిసెకు వెళ్ధాము అని చెప్పి ప్రజలకు కొంచెం కొంచెముగా ప్రభువువైపునకు త్రిప్పారు.

ఆయన యొక్క సందేశాన్నికి వెంటవెంటనే ఫలితాన్ని చూడలేకుండా, వారికి వారియొక్క చెడు అలవాట్లను, ఎత్తి చూపి ఇలా చేసేది ప్రభువుకు నచ్చదు అని చెప్పి పాపమును ఎత్తిచూపారు. కొంచెం కొంచెముగా ఆయన యొక్క మాటకు ఆ ప్రజలు లోబడ్డారు. మొదటగా పద్ధతిగా ఒల్సన్ బాణముతో చంపుటకు ప్రయత్నించిన కోయిరా అనే యవ్వనస్థుడు మారుమనస్సు పొంది క్రీస్తుని అంగీకరించారు. అతనిని వెంబడించి విస్తారమైన మోట్టిలాన ప్రజలు క్రీస్తుని అంగికరించుటకు ప్రారంభించారు. ఒల్సన్ యొక్క 28 సంవత్సరముల సేవ నిమిత్తముగా 10 స్థలములలో సంక్షేమ కార్యాలయములు, 15 సాంకేతిక కేంద్రములు, 8 స్థలములలో వస్తువులను అమ్మే మార్కేట్టులు, 12 పాఠశాలలకు, పలు ఆలయములు స్థాపించబడినది.



**ప్రియమైన యవ్వనస్థులారా! ఎన్ని సార్లు బాణములచేత గుచ్చబడినను, రోగములబారిన పడినను, తన ప్రాణమును ఉపేక్షించుకొని నిర్భయంగా, యేసు క్రీస్తు యొక్క ప్రేమను మోట్టిలోన్ ఆదివాసులకు ఎత్తి చెప్పి ఆ ప్రజలను క్రీస్తు వద్ద నడిపించి నేడు, 83 సంవత్సరాల యవ్వనస్థునిగా, పురుస్ ఒల్సన్, పారి ప్రజలవద్ద మాత్రము కాదు, కొలంబియ అరణ్యాలలో గల విస్తారమైన ఆదివాసి ప్రజల మధ్యలో సేవలో తీవ్రముగా ఉన్నారు. ప్రభువు మీద ఉండిన విశ్వాసము, ఆయన యొక్క వినయము ఒల్సన్ ఒక సాధకునిగా మార్చినది. అంకితభావం ఉంటే మీరు కూడ దేవుని ద్వారా శక్తివంతముగా వినియోగించబడుటకు సాధ్యపడుతుంది.**